

# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

**Voice of the leader**

పవిత్ర ఆరాధనకు, క్రమశిక్షణకు, దాతృత్వానికి ప్రతీకగా నిలిచే రంజాన్ మాసం ప్రారంభమైన సందర్భంగా ఉపవాస దీక్షను ప్రారంభించిన ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు. నియమ నిష్ఠలతో దీక్షను పాటించేందుకు అవసరమయ్యే శక్తిని ఆ భగవంతుడు మీకు ప్రసాదించాలని కోరుకుంటున్నాను.

FIRST MULTIMEDIA E-PAPER IN ANDHRA PRADESH

# సైకిల్ గేరు మారింది ..
# అడ్డొస్తే తొక్కుకుంటూ వెళ్లటమే

- పార్టీ శ్రేణులతో చంద్రబాబు



**టిడిపి ఇక అన్‌స్టాపబుల్**

**పోరాటాలకు సిద్ధం కావాలి**

**పోలవరం సాధించేవరకూ పోరాటం ఆగదు**

**హామీల అమలుకోసం ప్రత్యేక మంత్రి**

**అనూరాధ విజయం కుక్కకాటుకు చెప్పుదెబ్బ**

"భగవంతుడు గొప్ప స్క్రిప్ట్ రాశాడు. సైకిల్ గేరు మార్చి స్పీడు పెంచుతున్నాం. సైకిల్ దూసుకెళ్తుంది. అడ్డువచ్చిన వారిని తొక్కుకుంటూ ముందుకు వెళ్తుంది. ఇకపై టిడిపి అన్ స్టాపబుల్. ఆడబిడ్డలు, తెలుగుతమ్ముళ్ళు అందరూ పోరాటానికి సిద్ధం కావాలి" అని తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు. మంగళగిరిలోని సి కె కన్వెన్షన్ హాలులో శుక్రవారం జరిగిన జోన్ 3 పార్టీ సమావేశంలో శ్రేణులనుద్దేశించి చంద్రబాబు ప్రసంగించారు. దాదాపు 95 శాతం హాజరుతో జోన్ 3 సమావేశం కొత్త చరిత్ర సృష్టించింది. పార్టీ శ్రేణులను ఉద్దేశించి చంద్రబాబు ప్రసంగిస్తూ " తెలుగుదేశం పార్టీకి బలమైన సైన్యం వుంది. ఒక్కసారి గెలవాలని మీ మనసులో పడితే టిడిపి గెలుపు తథ్యం. దానిని ప్రత్యర్థి పార్టీలు తట్టుకోలేవు

I, II లో

## ప్రజల్లో తిరుగుబాటు ప్రారంభం

- చంద్రబాబు వెల్లడి



- రాష్ట్రంలో పేదలు బతకలేని పరిస్థితి
- దేవుడు స్క్రిప్ట్ తిరగరాశాడు
- గాలితీసిన బెలూన్ లా జగన్ పరిస్థితి
- పిచ్చోడు చేతిలో రాయిలా పాలన
- కోటంరెడ్డి చేరిక సభలో చంద్రబాబు ధ్వజం

" ప్రజలలో ఇప్పుడే తిరుగుబాటు మొదలైంది. పట్టభద్రులు ప్రభుత్వంపై తిరుగుబాటు చేశారు. వైసీపీ ఎంఎల్‌ఏలు జగన్ పై తిరగబడ్డారు. రాష్ట్రంలో మరోపక్క ప్రజలపై బాదుడే బాదుడు. ప్రజలపై పన్నుల భారం, చార్జీల మోత, నిన్నటికి నిన్న చెత్తపన్ను పెంచారు. ఆస్తిపన్నులో కలిపి వసూలు చేయమంటున్నారు. పెదాలు బతకలేని పరిస్థితి వచ్చింది. ఎవరూ చేయనన్ని తప్పులు సైకో జగన్ చేశాడు." అని తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబునాయుడు వెల్లడించారు. నెల్లూరు జిల్లాకు చెందిన వైసీపీ నాయకుడు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి, పెద్ద సంఖ్యలో అనుచరులతో కలసి శుక్రవారం చంద్రబాబు సమక్షంలో టిడిపిలో చేరారు. ఈ సందర్భంగా వారందరినీ పార్టీలోకి ఆహ్వానించి చంద్రబాబు ప్రసంగించారు. 23 వ తేదీన 23 ఓట్లతో 2023 లో టిడిపి ఎమ్మెల్సీ ఎన్నికలలో గెలుపొందటం దేవుడి అసలైన స్క్రిప్ట్ అని చంద్రబాబు పేర్కొన్నారు. దేవుడు స్క్రిప్ట్ తిరగరాశాడన్నారు. వైసీపీ సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షునిగా వున్న గిరిధర్ రెడ్డి టిడిపితోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని నమ్మి పార్టీలో చేరారని చంద్రబాబు చెప్పారు. వారితోపాటు కోవూరు, గూడూరు, నెల్లూరు రూరల్, నెల్లూరు అర్బన్ నియోజకవర్గాల టిడిపి నాయకులు, వందల సంఖ్యలో అనుచరులు అందరినీ టిడిపిలోకి ఆహ్వానిస్తున్నట్టు చంద్రబాబు ప్రకటించారు. రానున్న ఎన్నికలలో టిడిపి రాష్ట్రమంతా విజయం సాధిస్తుంది. గిరిధర్ రెడ్డి వంటివారు పార్టీలో చేరటం వల్ల పార్టీకి అదనపు బలం చేకూరుతుందన్నారు. జగన్ రెడ్డి పని అయిపొందని చంద్రబాబు

2లో




మన పతనం ప్రారంభమయ్యిందని నాకు డౌటనుమానంగా ఉందండయ్యా

## ఆంధ్రప్రదేశ్ కాదు..
## గంజాయి ప్రదేశ్‌గా మారింది

- నారా లోకేష్



ఆంధ్రప్రదేశ్‌లో గంజాయి విచ్చలవిడిగా లభ్యం అవుతుండటం పట్ల తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. అన్నపూర్ణగా పేరుగాంచిన ఆంధ్రప్రదేశ్ వైసీపీ పాలనలో గంజాయి ప్రదేశ్ అయ్యిందని ఆరోపించారు. బడిలో, గుడిలో గంజాయితో రాష్ట్రం పరువు మంట గలిసిపోయిందని లోకేష్ ఆవేదన వ్యక్తం చేశారు. చివరికి ప్రపంచ ప్రఖ్యాత హిందూ ధార్మిక క్షేత్రం తిరుమలలో

2లో

## నెల్లూరులో వైసీపీకి భారీగా గండి



**టిడిపిలో చేరిన కోటంరెడ్డి**

**భారీ కాన్వాయ్‌తో టిడిపి కార్యాలయానికి రాక**

**కోటంరెడ్డి అనుచరులు అందరిదీ అదే బాట**

**పార్టీలోకి సాదరంగా ఆహ్వానించిన చంద్రబాబు**

అధికార వైసీపీకి నెల్లూరు జిల్లాలో భారీ గండి పడింది. ఇప్పటివరకు శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా వైసీపీ కి పెట్టని కోటలా వున్నది. ఇప్పుడదే జిల్లా నుంచి ముగ్గురు వైసీపీ ఎమ్మెల్యే లు తిరుగుబాటు బావుటా ఎగురవేశారు. నెల్లూరు రూరల్, ఉదయగిరి, ఆత్మకూరు ఎమ్మెల్యే లు ముగ్గురూ ఆ పార్టీ నుంచి సస్పెన్షన్ కు గురయ్యారు. గత ఎన్నికలలో ఈ ముగ్గురూ వారి అసెంబ్లీ స్థానాల నుంచి భారీ మెజారిటీ తో ఎన్నికయ్యారు. వీరిలో ఆనం, మేకపాటి కుటుంబాలు ఇప్పటివరకు వైఎస్‌కు వీర విధేయులుగా

2లో

చైతన్యరథం

1923 100 2023
పుట్టినరోజు
ఎన్ టి రామారావు



కల్వకుర్తి
మహబూబ్ నగర్ జిల్లాలో
4 లక్షల ఎకరాలకు సాగు నీరు
అందించడం కోసం 1984లో
కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీంకు
శంకుస్థాపన చేసిన
రైతు బాంధవుడు
అన్న ఎన్.టి.ఆర్.
– టీ.డీ.జనార్ధన్
శతవసంతాల యుగపురుషునికి నీరాజనం

మన చంద్రన్న
అభివృద్ధి, సంక్షేమ విజనరీ



కాలేజీలు–ఫీజు (1993-2004)
ఇంజనీరింగ్ కాలేజీల సంఖ్యను
28 నుంచి 225 కి పెంచి, ఫీజును
రూ.60 వేల నుంచి రూ.29 వేలకి
తగ్గించి, దిగువ మధ్యతరగతి
వారికి సాంకేతిక విద్యను
అందుబాటులోకి తెచ్చారు
మన చంద్రన్న
- టి.డి. జనార్ధన్

## యువగళం పాదయాత్ర షెడ్యూల్

ఇప్పటి వరకు నడిచిన దూరం 625 కి.మీ.

**50వరోజు (25-3-2023) వివరాలు:**

9.00: ఒనుకువారిపల్లి విడిది కేంద్రం నుంచి పాదయాత్ర ప్రారంభం

10.00: గాజులకుంటపల్లిలో రైతులతో సమావేశం

10.55: వడ్డేపల్లిలో ఎస్టీ సామాజికవర్గ ప్రముఖులతో భేటీ.

11.50: ఒడిసి గ్రామంలో భోజన విరామం.

2.25: ఒడిసి నుంచి పాదయాత్ర కొనసాగింపు

2.35: ఒడిసి ఎమ్మార్వో కార్యాలయం సమీపంలో మైనారిటీలతో భేటీ.

సాయంత్రం

4.00: ఒడిసి రెయిన్ బో ఎడ్యుకేషన్ అకాడమీ వద్ద బహిరంగసభలో లోకేష్ ప్రసంగం.

5.45: మొహమ్మదాబాద్ క్రాస్ వద్ద అమడగూరు స్థానికులు, సత్యసాయి వర్కర్లతో సమావేశం.

6.40: రామయ్యపేట విడిది కేంద్రంలో బస.

# ప్రజల్లో తిరుగుబాటు ప్రారంభం





(మొదటిపేజి తరువాయి)

వ్యాఖ్యానించారు. గిరిధర్ రెడ్డి వంటి సేవాభావం వున్నవారే జగన్ పార్టీలో వుండలేకపోతే, సామాన్య కార్యకర్తలు ఎలా వుంటారని ప్రశ్నించారు. జగన్ నమ్మినవారిని నట్టేట ముంచే రకమని పేర్కొన్నారు. పట్టభద్రుల ఎన్నికలలో జగన్ నియోజకవర్గంలోనూ టీడీపీ జండా ఎగిరింది. సైకో పోవాలి, సైకిల్ రావాలి అనే నినాదం మారుమోగుతుంది అని చంద్రబాబు చెప్పారు. సజ్జల బుద్ధిలేకుండా మాట్లాడుతున్నార న్నారు. మొన్న చదువుకున్న వాళ్ళు తమ పార్టీకి ఓటేయలేదనాడు, నిన్న జరిగిన ఎన్నికలలో సొంత పార్టీ ఎంఎల్ఏ లు కూడా ఓటేయలేదని విమర్శించారు. ఎంఎల్ఏ కోటా ఎన్నికలు ఫలితాలు చూశాక జగన్ కు నిద్రపట్టదన్నారు. తాడేపల్లి ప్యాలెస్ లో టీవీ లు పగులుతున్నాయని చెప్పుకుంటున్నారని చెప్పారు. అధికారం వుందని, అహంకారంతో విర్రవీగిన జగన్ పరిస్థితి ఇప్పుడు గాలితీసిన బెలూన్ లా మారిందని విమర్శించారు. అధికారంలో వున్నవారు హుందాగా, గౌరవంగా వుండాలన్నారు. జగన్ సిఎం అయ్యాక తొలిరోజు శాసనసభలో వేరే పార్టీ నుంచి ఎవరైనా మరోపార్టీ లో చేరితే ఆటోమేటిగ్గా అనర్హత వర్తిచేలా చేయాలన్నాడు, అదే వ్యక్తి నలుగురు ఎంఎల్ఏలను తీసుకున్నాడని పేర్కొన్నారు.

ఎంఎల్ఏ కోటా ఎన్నికల్లో పోటీకి టిడిపికి అర్హతే లేదన్నాడు, ఇప్పుడు టిడిపి 23 ఓట్లతో గెలిచిందని చెప్పారు. తన 40 ఏళ్ల రాజకీయ జీవితంలో ప్రజలు చూపిన ఆదరాభిమానాలు మరువలేనన్నారు. జగన్ సైకో, పిచ్చోడి చేతిలో రాయిలా పాలన వుంది అని చంద్రబాబు విమర్శించారు. రాష్ట్రం జగన్ చేతిలో వుండటం దౌర్భాగ్యమన్నారు. సాగునీటి ప్రాజెక్టులు పండబెట్టారు, రోడ్ల నిర్మాణం గాలికి వదిలేశారు, అభివృద్ధి అనేది మచ్చుకైనా కనిపించటం లేదు, అమరావతి, పోలవరం లను నాశనం చేశాడు, సంక్షేమ కార్యక్రమాలు అన్నింటిని నిలిపివేశాడు, ప్రజలకు ప్రశాంతత లేదు, రాష్ట్ర భవిష్యత్ ను అంధకారం చేశాడు అని చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేశారు. వైసీపీ ఎంఎల్ఏలు టిడిపికి ఓటు వేసిన విధంగానే, వైసీపీ నాయకులు, కార్యకర్తలు సైతం టిడిపి పక్షాన నిలవాలని చంద్రబాబు పిలుపునిచ్చారు. ప్రలోభపెట్టి చేసేది రాజకీయం కాదు, అది రౌడీయిజం, టెర్రరిజం, సైకోయిజం అని విమర్శించారు. ఇప్పుడు వీస్తున్నది చిన్న గాలే, రానున్న రోజుల్లో ఇది సునామీగా మారి వైసీపీ కొట్టుకుపోతుందన్నారు. కొందరు పోలీసు అధికారులు హద్దులు మీరీ ప్రవర్తిస్తున్నారని ఆరోపించారు. చట్టవిరుద్ధంగా ప్రవర్తించే వారి జాబితా సిద్ధం చేసినట్లు చెప్పారు. ప్రతిఒక్కరిపైనా చట్టప్రకారం చర్యలుంటాయని వెల్లడించారు. టిడిపిలో చేరిక సందర్భంగా బాణాసంచా కాలుస్తూ గాయపడిన వారికి మెరుగైన వైద్య సౌకర్యాలు అందించాలని వైద్యులకు సూచించారు. వారు గాయపడటం బాధాకరమన్నారు.

**అన్నిస్థానాలు గెలుస్తాం: కోటంరెడ్డి**

రానున్న ఎన్నికలలో నెల్లూరు జిల్లాలోని 10 స్థానాలు టిడిపి గెలుచుకుంటుందని పార్టీలో చేరిన అనంతరం కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. తెలుగుదేశం కుటుంబంలో తనను భాగస్వామిని చేసినందుకు చంద్రబాబుకు హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలుపుకుంటున్నానని చెప్పారు. రాష్ట్రానికి చంద్రబాబు నాయకత్వం ఎంతో అవసరమని ఆయన పేర్కొన్నారు. తనతో పాటు, తనను నమ్మి తన వెంట పార్టీ లో చేరిన వారందరికి ఆయన ధన్యవాదాలు తెలిపారు.

# నెల్లూరులో వైసీపీకి భారీగా గండి





(మొదటిపేజి తరువాయి)

చలామణి అయ్యారు. అదే క్రమంలో నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి సైతం వైఎస్ కుటుంబానికి వీర విధేయునిగా గుర్తింపు పొందిన వారే. వీరంతా ఓకే సామాజిక వర్గానికి చెంది వుండటంతో పాటు, జిల్లా వ్యాప్తంగా ఎంతో కొంత ప్రభావం చూపగల నాయకులే కావటంతో అధికార పార్టీకి నెల్లూరు జిల్లాలో భారీ నష్టం కలుగుతుందని అంచనా వేస్తున్నారు. వీరిలో కోటం రెడ్డి శ్రీధర్ రెడ్డి సోదరుడు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి శుక్రవారం టీడిపిలో చేరిపోయారు. జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున అనుచరగణం తో కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి టిడిపిలో చేరటం సంచలనం కలిగించింది. నెల్లూరు నుంచి భారీ కాన్వాయిగా మంగళగిరి లోని టిడిపి కేంద్ర కార్యాలయానికి తరలివచ్చారు. టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు వారందరినీ పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. రానున్న ఎన్నికలలో నెల్లూరు జిల్లాలోని 10 అసెంబ్లీ స్థానాలు టిడిపి గెలుచుకుంటుందని గిరిధర్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. తాజా పరిణామాలతో నెల్లూరు లో వైసీపీ కోటకు బీటలు వారటమే కాక, ఏకంగా పునాదులు కదులుతున్న సూచనలు కనిపిస్తున్నాయి.

## ఆంధ్రప్రదేశ్ కాదు .. గంజాయిప్రదేశ్‌గా మారింది

(మొదటిపేజి తరువాయి)

సైతం గంజాయి గుప్పుమంటోందన్నారు. టిటిడి వైకుంఠం క్యూకాంప్లెక్స్ లో పని చేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగిని 125 గ్రాముల గంజాయితో ఎస్ఈబి పట్టుకోవటమే అందుకు నిదర్శనమన్నారు. దొరకని గంజాయి గజదొంగలు కొండపై ఇంకెందరు ఉన్నారో? అని లోకేష్ అనుమానం వ్యక్తం చేశారు. ఇందుకా జగన్ నువ్వు ఒక్క ఛాన్స్ అడిగింది? అని ప్రశ్నించారు.

చైతన్యరథం

# సైకిల్ గేరు మారింది.. అడ్డొస్తే తొక్కుకుంటూ వెళ్లటమే



(మొదటిపేజీ తరువాయి)

అన్నది చరిత్ర చెప్పిన నగ్నసత్యం" అని పేర్కొన్నారు. 40 ఏళ్లుగా భుజాలు అరిగిపోయేలా, టిడిపి సైన్యం పార్టీ జండాలు మోస్తోంది. కుటుంబాలు, ఆస్తులు కోల్పోయినా పార్టీ కోసమే పనిచేశారు, చేస్తున్నారు, వారందరికి శిరస్సు వంచి అభివాదం చేస్తున్నాను అని చంద్రబాబు చెప్పారు. అవినీతి వైసీపీ కారణంగా రాష్ట్రం 30 ఏళ్ళ వెనక్కు వెళ్లిందన్నారు. అప్పులు, అరాచకాలు, అవినీతి లో మాత్రమే రాష్ట్రం ముందంజలో వుందని చెప్పారు. పార్టీ చేపట్టిన బాదుడే బాదుడు, ఇదే ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాల ద్వారా టిడిపి శ్రేణులు ప్రజలను చైతన్యవంతుల్ని చేశాయని చంద్రబాబు అభినందించారు. దాని ఫలితంగానే 108 నియోజకవర్గాల పరిధిలో జరిగిన గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో టిడిపి అన్నీ స్థానాలు గెలుచుకుందన్నారు. ఆ గెలుపు షాక్ నుంచి వైసీపీ కోలుకోక ముందే ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికలో మరో దెబ్బ కొట్టామని చెప్పారు. వైసీపీ ఎంఎల్ఏ లకు సైతం జగన్ పై విశ్వాసం లేదని, అందుకే టిడిపికి ఓటు వేశారన్నారు.

**పోలవరం సాధిస్తాం**

ప్రజావేదికకూల్చివేతతో జగన్ నిజస్వరూపం ఏమిటో బయటపడింది. ప్రభుత్వసొమ్ముతో నిర్మిం చిన భవనాన్ని కూల్చేసిన జగన్, 4ఏళ్లల్లో రాష్ట్రంలో ఒకఇటుకపెట్టి ఎక్కడా ఏమీ కట్టించిలేదు అని చంద్రబాబు చెప్పారు. కట్టడంచేతగాని వాడికి కూల్చివేసేహక్కు ఎవరిచ్చారు? అని ప్రశ్నించారు. అమరావతి 5కోట్ల ఆంధ్రుల స్వప్నం. హైదరాబాద్ నగరాన్ని ప్రపంచపటంలో నిలిపింది తెలుగుదేశంపార్టీనే. కర్ణాటకకు బెంగుళూరులా, తమిళనాడుకి చెన్నైలా, ఆంధ్రప్రదేశ్ కు ఈనగరం ఉందని చెప్పుకోలేని దుస్థితి కల్పించారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రానికి రాజధాని లేకుండా చేసిన సైకో జగన్, తిక్కల ముఖ్యమంత్రి మాకు మూడు రాజధానులు చేస్తున్నాడని చెప్పకోవాల్సిన దుస్థితి కల్పించాడన్నారు. పోలవరం ప్రాజెక్ట్ ని నిర్మించే క్రమంలో, అది అయ్యేలోగా పట్టిసీమను పూర్తిచేసి 9నెలల్లో నీళ్లు కృష్ణాడెల్టాకు పారించామని చెప్పారు. అదీ తెలుగుదేశం పార్టీపనితీరు. దానిలో అవినీతి జరిగింది అన్నారు. ఇన్నేళ్లు అధికారంలో ఉండి ఏంపీకారు? అని ప్రశ్నించారు. పోలవరం పూర్తై నదుల అనుసంధానం జరిగి ఉంటే, శ్రీకాకుళం నుంచి కర్నూలు వరకు ప్రతి ఎకరం సస్యశ్యామలం అయ్యేది. గోదావరి నీరు చాలావరకు వృథాగా సముద్రంలోకి పోతోంది. ఆనీటిని సద్వినియోగంచేసుకుంటేనే రాష్ట్రం సస్యశ్యామలం అయ్యేది. రాయలసీమ రతనాలసీమ అయ్యేది. ఇరిగేషన్ రంగంలో రూ.64వేలకోట్లు ఖర్చుపెట్టి, పోలవరంలో 72శాతం పనులుపూర్తిచేశాం. అని చంద్రబాబు వివరించారు. జగన్మోహన్ రెడ్డి రావడంతో రాష్ట్రానికి ఐదేళ్ల శని పట్టింది. ఆ శని పోలవరాన్ని నదిలో కలిపేసింది. పోలవరం ప్రాజెక్ట్ ని 45.67 మీటర్ల ఎత్తులో కట్టాల్సి ఉంటే, 41.15 మీటర్లకు కుదించారు. అది ప్రాజెక్ట్ కాదు, బ్యారేజ్ అవుతుంది. బ్యారేజ్ కట్టడానికి జగన్మోహన్ రెడ్డితో పని లేదు. కేంద్రప్రభుత్వం విభజనచట్టంలో పోలవరాన్ని జాతీయప్రాజెక్ట్ గా పెట్టింది. దాన్నిపూర్తిచేసే బాధ్యతను నీతి అయోగ్ వైస్ ఛైర్మన్ రాష్ట్రానికి అప్పగించారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి సమర్థవంతంగా పని చేస్తాడని నమ్మే అప్పుడు పోలవరం నిర్మాణాన్ని మనకు అప్పగించారు. కాంగ్రెస్ నేతలు కూడా అప్పట్లో పోలవరం నిర్మాణంపై విమర్శలు చేశారు. పట్టిసీమపై కూడా ఎగతాళి చేశారు. అసాధ్యాన్నిసుసాధ్యం చేసి పట్టిసీమతో నీళ్లిచ్చాం. పోలవరంనిర్మాణాన్ని పరుగులు పెట్టించాము.అని వివరించారు. టీడీపీప్రభుత్వం వచ్చిఉంటే, 2020 జూన్ నాటికి పోలవరం పూర్తయ్యేదన్నారు. జగన్ అనే శని రావడంతో దాన్ని నాశనంచేశారు. పోలవరంలో అవినీతిఅని, రాద్ధాంతం చేశాడు. చివరకు ఏజెన్సీలు, కాంట్రాక్టర్లను మార్చాడు. రివర్స్ టెండరింగ్ డ్రామాలు ఆడాడు. కాంట్రాక్టర్ ను మార్చ వద్దని కేంద్రప్రభుత్వం చెప్పినా జగన్ వినలేదు. ప్రాజెక్ట్ లో ఏదైనా జరగరానిది జరిగితే నష్టం వస్తుందని చెప్పినా వినలేదు. ఎందుకు కాఫర్ డ్యామ్, డయాఫ్రమ్ వాల్ దెబ్బతిన్నాయని కేంద్రప్రభుత్వం ఐఐటీ హైదరాబాద్ వారితో స్టడీచేయిస్తే, వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం కాంట్రాక్టర్ ను మార్చడంవల్లే వర్షాలు వచ్చి, వరదలకు రెండుకాఫర్ డ్యామ్ లమధ్య ఉన్న ఇసుక కొట్టు కుపోయి డయాఫ్రమ్ వాల్ దెబ్బతిన్నదని నివేదిక ఇచ్చింది. కళ్లముందు వారుచేసిన తప్పులు కనిపిస్తుంటే, వైసీపీనేతలు, ఆంబోతులు కొందరు నావల్లే పోలవరం పాడైందని దుష్ప్రచారం చేస్తున్నారు.అని విమర్శించారు. పోలవరాన్ని ఈవిధంగా నాశనం చేస్తారని నేనెప్పుడూ ఊహించలేదు. పోలవరం పూర్తిచేసే వరకు టీడీపీపోరాటం ఆగదు. పోరాడిసాధిస్తాం అని ప్రకటించారు.

**అప్రమత్తంగా వుండాలి**

ఒకపక్క పోలవరం పోయింది. అమరావతి పోయింది. పరిశ్రమలు లేవు. రోడ్లపైఎక్కడా తట్ట మట్టివేసింది లేదు. గ్రామాల్లోకూడా ఏంచేసిందిలేదు. మనప్రభుత్వంలో గ్రామాల్లో 25వేల కిలో మీటర్ల సిమెంట్ రోడ్లు వేశాం. ప్రతిఊరికి కనెక్టివిటీ రోడ్లువేశాం. మనంచేసింది ఇప్పటికీ గ్రామాల్లో చెప్పుకుంటున్నారు. అని వివరించారు. మరోపక్క సంక్షేమ కార్యక్రమాలకు నాంది పలికింది తెలుగుదేశం పార్టీనే. సంక్షేమానికి ఆద్యుడు మన నాయకుడు నందమూరి తారకరామారావు. పక్కాఇళ్లు కిలోబియ్యం రెండురూపాయలకు, జనతావస్త్రాల పంపిణీ వంటివాటిని ఆయనే తీసుకొచ్చారన్నారు. టిడిపి హయాంలో అన్నాక్యాంటీన్, విదేశీవిద్య, పెళ్లికానుక, పింఛన్ పది రెట్లు పెంచి రూ.2వేలు చేయడం లాంటివి చేశామన్నారు. బటన్ నొక్కితే సంక్షేమం అమలైనట్టు కాదు. సంక్షేమానికి మనప్రభుత్వం చేసిన ఖర్చుతో పోలిస్తే, వైసీపీ ప్రభుత్వం చేసింది అరకొరే. పేదల జీవితాల్లో మార్పులు వచ్చేలా తెలుగుదేశం సంక్షేమాన్ని అమలుచేసింది. జగన్ అనే కొత్తబిచ్చగాడు కొత్త స్లోగన్ తో వస్తున్నాడు. తాను పేదలప్రతినిధి అంటా! అని ఎద్దేవా చేశారు. 2004 కంటే ముందు జగన్ అతని కుటుంబం ఆస్తి ఎంత? ఆదాయం ఎంత? తరువాత ఎన్నికల్లో ఎంత చూపించారు? ఈరోజు దేశంలోని ముఖ్యమంత్రులందరి కంటే ఎక్కువ ఆస్తి జగన్ వద్దే ఉంది. అలాంటి వ్యక్తి పేదల ప్రతినిధిని అంటూ ఫోజులుకొడుతున్నాడు. ఈ విషయాన్ని మనం ఇంటింటికీ చెప్పాలి. దోపిడీదారులు వైసీపీవాళ్లు. దోపిడీపార్టీ వైసీపీ. వారికి పేదల గురించి మాట్లాడే అర్హతలేదు. ప్రజల్లో ఇప్పటికే జగన్ పై వ్యతిరేకత వచ్చింది. దాని ఫలితమే మూడు గ్రాడ్యుయేట్ స్థానాల్లో టీడీపీవిజయం. ఉభయగోదావరి జిల్లాలు, కృష్ణా, గుంటూరు జిల్లాల్లో తప్ప, పట్టభద్ర ఎన్నికలు రాష్ట్రమంతా జరిగాయి. వచ్చేఎన్నికల్లో ఈప్రాంతాల్లోకూడా టీడీపీ విజయం ఏకపక్షమే కానుంది అని ధీమా వ్యక్తం చేశారు. అధికారపార్టీపై పోరాడాలంటే మనంచాలా అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. ఒకనేరస్తుడు, బాబాయ్ ని గొడ్డలితో చంపేసి, గుండెపోటుగా చిత్రీకరించి, ఇప్పటికీ కుప్పిగంతులు వేస్తున్నాడు. కోడికత్తి డ్రామాలు ఆడే నాయకులు ఎవరైనా ఉంటారా?అని ప్రశ్నించారు. ఇలాంటివి చాలా చేశాడు. జగన్ ది ధనబలం, తెలుగుదేశానిది జనబలం. జనబలంముందు ధనబలం నిలవలేదన్నారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కార్యకర్తలే సొంతఖర్చులతో పార్టీకోసం పనిచేశారు. బ్రహ్మాండంగా పోరాడి మంచి విజయం వచ్చేలాచేశారు. ఉగాది పంచాంగం ఎలా ఉండనుందో ముందేచెప్పారు. ఉగాది, రంజాన్ పండుగలు మన తెలుగుదేశానికి ముందే వచ్చాయి. ముస్లిం సోదరులకు పవిత్రమైన రంజాన్ మాసంలో కఠోరదీక్ష చేసి, ఉపవాసం ఉండి, ఎక్కడికక్కడ ప్రతిరోజూ మసీదులకు వెళ్లి నమాజ్ చేసే ముస్లిం సోదరులకు మన ప్రభుత్వంలో రంజాన్ తోఫా ఇచ్చాం.ఇప్పుడు తోఫా ఉందా? ఇమామ్, మౌజన్ లకు పారితోషికం ఇచ్చింది తెలుగుదేశంపార్టీనే. మసీదుల నిర్మాణం, మరమ్మతులకు ఆర్థికసాయంచేశాము. ఖబరిస్తాన్ ల నిర్మాణానికి డబ్బులిచ్చాం. ముస్లిం యువతులకు పెళ్లిళ్ల కోసం 50వేలు ఇచ్చాం. ముస్లిం సోదరులతో కలిసి అందరూ సంతోషంగా రంజాన్ జరుపుకోండి.అని చంద్రబాబు పేర్కొన్నారు.

**వైసీపీ గాలికి కొట్టుకుపోతుంది**

జగన్, అతని పార్టీ గాలికి కొట్టుకుపోవడానికి సిద్ధంగా ఉన్నారు. ఆశయాలు, పద్ధతిలేని పార్టీ, స్వార్థంతో పుట్టిన పార్టీ స్వార్థంతోనే పోతుంది అని విమర్శించారు. మనం గెలుపుకోసం పటిష్టమైన వ్యవస్థతో ముందుకెళ్తున్నాం. 25వేలఓట్లకు ఒక క్లస్టర్, 5వేలఓట్లకు ఒక యూనిట్, బూత్‌కు ఒక బూత్ కమిటీ, 30కుటుంబాలకు ఒక కుటుంబ సాధికారసారథి. సారథుల్లో పురుషులు, మహిళలు ఉండాలి. వారిద్దరూ కలిసి అన్నికుటుంబాలను ఏకతాటిపైకి తీసుకురావాలి. పార్టీకోసం మీరు కష్టపడుతున్నారు. సమాజంకోసం ఎంతో శ్రమిస్తున్నారు. మరలా ప్రభుత్వం వస్తే పైరవీలు చేసేవారు ముందుకొచ్చి, పనిచేసేవారు వెనకే ఉండిపోతారు. ఎమ్మెల్యేలు కూడా ఇప్పుడు ఒక లా, అప్పుడు ఒకలా ఉంటారు. అందుకే ఈ వ్యవస్థతో ఇప్పుడు పకడ్బందీ విధానానికి శ్రీకారం చుట్టాము. ఎవరైతే పార్టీకోసం పనిచేశారో, వారిని వెతుక్కుంటూ పార్టీనే వారివద్దకు వెళ్తుంది. నాయకుడు సమర్థుడు అయితే, నియోజకవర్గం బాగుపడుతుంది. మండలం, గ్రామాలు బాగుంటాయి. అతను అసమర్థుడు అయితే అవి మనచేతి నుంచి జారిపోతాయి. అందుకే వారిపై కూడా నిఘాపెట్టాం. మే నెలనుంచి నెలనెలా క్లస్టర్ ఇన్‌ఛార్జ్‌ల





# సైకిల్ గేరు మారింది.. అడ్డొస్తే తొక్కుకుంటూ వెళ్లటమే







(మొదటిపేజి తరువాయి)

రిపోర్టులు వారికే పంపిస్తాం. యూనిట్ ఇన్ ఛార్జ్ లకు పంపిస్తాం. తద్వారా పనితీరు మెరుగవుతుంది. నా డాష్ బోర్డ్ లో మీ అందరి పేర్లు ఉంటాయి. ఎవరు బాగా పనిచేశారో ఎప్పటికప్పుడు తెలుస్తుంది. కొంతమంది ఎప్పటినుంచో నాకు కనిపిస్తున్నారు. వారు కనిపించినప్పుడు బాగాచేస్తారని అనుకుంటాం. కానీ క్షేత్రస్థాయిలో వారి పనితీరు మాత్రం అధ్వాన్నంగా ఉంటుంది. ఇకపై పనిచేసేవారినే గౌర విస్తాం. మొదటిప్రాధాన్యత వారికే ఇస్తాం. అని చంద్రబాబు వివరించారు.

**మీ రుణం తీర్చుకోవాలి**

నా కుటుంబసభ్యులు తెలుగుదేశం సభ్యులు. 40ఏళ్లు గా పనిచేస్తున్న మీ రుణం తీర్చుకోవాల్సిన బాధ్యత నాపై ఉంది. అధికారంలోకి వస్తే నేను మారి పోతాను అనే భావన మీలో ఉంది. రాష్ట్రం బాగుకోసం పని చేశాను తప్ప, ఎవరికో మేలుచేయ డానికి నేను పనిచేయలేదు. 2019లో టీడీపీ గెలిచి ఉంటే, 2029నాటికి ఆంధ్రప్రదేశ్ ప్రపం చంలోనే అగ్రస్థానంలో నిలిచేది. రాష్ట్రంపై శ్రద్ధపెట్టి, మీకు ఎక్కువసమయం ఇవ్వలేకపోయా ను. ఇకపై అలాజరగదు. మాకార్యకర్తల్ని ఆదుకోవడం నాబాధ్యతగా భావించి దాన్ని తూచా తప్పకుండా నెరవేరుస్తాను. అదిజరగాలంటే రాష్ట్రంలో సైకిల్ రావాలి. జగన్ స్కిల్ డెవలప్ మెంట్ పై ఏదేదో చెబుతున్నాడు. గుజరాత్ లో ఆ ప్రాజెక్ట్ అమలైంది. రాష్ట్ర ప్రభుత్వ వాటాగా ప్రాజెక్ట్ అమలుకోసం రూ.371కోట్లు విడుదలచేశాం. బోల్టులు, నట్లుతోసహా స్కిల్ డెవలప్ మెంట్ శిక్షణాకేంద్రాల్లో అన్నీ ఉండేలాచేశాం. టీడీపీవారికి షెల్ కంపెనీల నుంచి నిధులు వచ్చాయా? ఏకంపెనీల నుంచి వచ్చాయో చెప్పు జగన్ రెడ్డి. తెలుగుదేశంపార్టీ ఏంచేసినా ప్రజలకోసం..రాష్ట్రంకోసమే చేసింది. ఏదో జరిగిపోయిందని కరుడుగట్టిన నేరస్తులు అవాస్తవాలతో ప్రజల్ని మభ్యపెట్టాలనిచూస్తే, మనం ధీటుగా స్పందించాలి. తెలుగుదేశం పార్టీ ఎక్కడా, ఎప్పుడూ తప్పుచేయదు. అని వెల్లడించారు. డిజిటల్ కరెన్సీ అమలుపై ప్రధానికి నివేదిక ఇచ్చాను. ఆసమయంలో రాజకీయాల్లో ఉన్నాం కాబట్టి, కొందరు మనపై విషప్రచారంచేస్తారని, డిజిటల్ కరెన్సీ అమలుచేస్తే రాజకీయనేతలు అవినీతికి పాల్పడే ఆస్కారం తక్కువగా ఉంటుందనిచెప్పాను. అవినీతిపరులకు అవకాశం ఇవ్వకూడదు. ఇప్పుడుకూడా 2000రూపాయల నోటు రద్దుచేయాలి. మండల విభాగం నుంచి బూత్ లెవల్ వరకు పనిచేసేవారందరూ అప్రమత్తంగా ఉండాలి. ప్రజలతో ఓటువేయించే శక్తివారికే ఉంది. దానికోసం నియోజకవర్గంలో సమర్థవంతమైన నాయకుల్ని ఎంపికచేయాలి. నియోజకవర్గంలో ఉండే 11, 12 క్లస్టర్ ఇన్ ఛార్జ్ లు, 50 మంది క్లస్టర్లు, అందరూ సమర్థులై ఉండాలి. ఒకపక్క ఇదిచేస్తూనే కుటుంబసాధికారసారథులు ప్రజలతో మమేకంకావాలి. అన్నీతెలుసు అనేవ్యక్తికి పతనం త్వరగా వస్తుంది. నిత్యం ఏదోఒకటి నేర్చుకునేవారు నిత్యవిద్యార్థులే జీవితంలో త్వరగాపైకి వస్తారు. నేర్చుకోవడం మనబాధ్యత. ప్రజాస్వామ్యంలో మనం సమర్థవంతంగా పనిచేస్తేనే, ప్రజలకు మంచిచేయగలుగుతామని చెప్పారు. ఇది వరకు నేను సెల్ ఫోన్ గురించి మాట్లాడితే ఎగతాళిచేశారు. ఈరోజు సెల్ ఫోన్ లేకుండా ఎవరైనా ఉన్నారా? భార్యాభర్తలు విడివిడిగా ఉండగలరుగానీ, సెల్ ఫోన్లు లేకపోతే ఉండలేరు. ఐటీ సాంకేతికత వల్ల దేశం చాలాచిన్నదిగా మారింది. నేడు చాలామంది యువతులు ఇళ్ల ల్లో ఉండి పిల్లల్ని చూసుకుంటూ లక్షలుసంపాదిస్తున్నారు. ఇలాంటి వినూత్నమైన ఆలోచనల లతో మనం ముందుకుపోవాలి. పేదరికనిర్మూలన కోసం పనిచేయాలన్నారు.

**ఎన్టీఆర్ కల నెరవేర్చాలి**

మననాయకుడు ఎన్టీఆర్ వల్ల అనేక కార్యక్రమాలు అమలుచేయగలిగాం. పేదరికం లేని సమాజంచూడాలన్నది ఆయనకల. దాన్నినెరవేర్చేది టీడీపీ కుటుంబసారథులే. సంక్షేమం, అభివృద్ధి ఒకసారి పరుగులు పెట్టిద్దాం. పేదలను ఆర్థికంగా బలోపేతంచేస్తేనే రాష్ట్రం అభివృద్ధిచెందుతుంది. మీ ఆలోచనలకు రూపకల్పనచేసే బాధ్యత నాది.

ఇంకా మనకు సంవత్సరమే ఉంది. ఈ సంవత్సరంలో ప్రజల్ని చైతన్యంచేస్తూ ప్రతిఇంటికి పదిసార్లు వెళ్లాలి. ఎవరైనా వ్యతిరేకతతో ఉంటే, వారికి అర్థమయ్యేలా చెప్పాలి. జగన్ నవంబర్ లోనో, డిసెంబర్లోనో ఎన్నికలు పెట్టాలనుకుంటున్నాడు. దానికికూడా మనం సిద్ధంగా ఉండాలి. రాష్ట్రమంతా సైకిల్ గాలే వీయాలి. అన్నిస్థానాల్లో టీడీపీ స్వీప్ చేయాలి. ఛాలెంజ్ విసురుతున్నానన్నారు. దానికి మీరంతా సిద్ధంగా ఉండాలి. ఇంటింటికీ వెళ్లే మీకు 14 ప్రశ్నలు ఇచ్చాం. అన్నింటినీ పూర్తిచేయమన్నాం. ప్రజలు ఏంచెబుతారో, వారిసమస్యలు టీడీపీఅధికారంలోకి రాగానే పరిష్కరిస్తుందని చెప్పండి. మీ గౌరవం పెరుగుతుంది. మీరు ఇచ్చిన హామీలను నెరవేర్చే బాధ్యత అమలుకోసం ప్రత్యేకంగా ఒక మంత్రినే పెడతాం. ఆహామీలకు అనుగుణంగానే ఎన్నికల మేనిఫెస్టోకు రూపకల్పన చేస్తాం. ఒకపక్క వ్యక్తిగత సమస్యలు, మరోపక్క గ్రామ సమస్యలు.. అన్నింటినీ రికార్డుచేస్తున్నారు. అదేసమయంలో ఈ ప్రభుత్వంలో రాష్ట్రానికి వచ్చిన సమస్యలు, ప్రజలుపడుతున్నఇబ్బందులపై మీరు మాట్లాడాలి. 10మందిని ప్రభావితంచేసే విధానంతో మీరు ముందుకుపోతే, మీరే మీడియాగా మారతారు. మీగ్రామంలో, మీమండలంలో ఉండే సమస్య ల్ని వీడియోలరూపంలో మాకు తెలియచేయండి. మీగ్రామంలోని సమస్యల్ని అక్షరాలు, వీడి యోలరూపంలో ప్రజల్లోకి తీసుకెళ్లండి. తద్వారా ప్రజల్లో చైతన్యంవచ్చి, మార్పువస్తుంది. ఆ మా ర్పే తెలుగుదేశం విజయానికి నాంది పలుకుతుంది.అని పిలుపునిచ్చారు. దుర్మార్గులకు ఒకసారి అధికారమిచ్చారు. అదే వారికి చివరిసారి కావాలి. గుంటూరు, బాపట్ల, నరసరావుపేట, విజయవాడ, మచిలీ పట్నం పార్లమెంట్లలోని అన్ని నియోజకవర్గాలలో ఉన్నసమస్యలు, ప్రజలకష్టాలపై మీరు మాట్లా డాలి. పల్నాడు జిల్లాలో ఫ్యాక్షనిజం ఎక్కువైంది. వరికపూడిసెల, బొల్లాపల్లి రిజర్వాయర్లు పూర్తి చేయాల్సి ఉందన్నారు. రైతుభరోసాకేంద్రాల పేరుతో రైతుల్ని దోచుకుంటున్నారనిఆరోపించారు. రైతులకు గిట్టుబా టుధరలేదు. కృష్ణాజిల్లాలో ఇసుక మాఫియా ఎక్కువైంది. దానిపై పోరాడాలి. ఇష్టానుసారం నకిలీ మద్యం విక్రయిస్తూ, పేదలప్రాణాలతో ఆడుకుంటున్నారు. చింతలపూడి లిఫ్ట్ ఇరిగేషన్ పూర్తైతే 9లక్షఎకరాలకనీరు అందేది. నూజివీడు, తిరువూరు నియోజకవర్గాల్లోని మెట్ట ప్రాం తాలకు నీరు అందేది. వేదాద్రి లిఫ్ట్ ఇరిగేషన్ పనులు టీడీపీ హాయాంలోజరిగితే, ఆ పనులు నిలిచిపోయాయి. విజయవాడ ప్రభుత్వాసుపత్రిలో పరిస్థితి అధ్వాన్నంగా ఉంది. బందర్ పోర్ట్ పనులుప్రారంభించి, శంఖుస్థాపనచేస్తే, ఇప్పుడు ఈ ప్రభుత్వం మరలా శంఖుస్థాపనలు అంటోంది. ఏ.కొండూరులో కిడ్నీసమస్య ఉంది. దానిపై కూడా మనం పోరాడాలి. కృష్ణలంకముం పుకి గురికాకుండా మనప్రభుత్వంలో కొంత రిటైనింగ్ వాల్ కట్టాం. ఈ ప్రభుత్వం వచ్చాక దాని పనులు ఆపేసింది. పేదలకోసం బ్రహ్మాండంగా టిడ్కోఇళ్లు కట్టించాము. వాటిని జగన్ పాడుపెట్టాడు. గన్నవరం విమానాశ్రయ విస్తరణకోసం రైతులుభూములిస్తే, వారికి అమరావతి లో భూములిచ్చాం. ఆపనులు కూడా ఆగిపోయాయి. అమరావతిరైతుల్ని నానాఇబ్బందులు పెట్టారు. ఇవే కాకుండా అనేక సమస్యలుఉన్నాయి. మనకు రాష్ట్రసమస్య పెద్దదిగా కనిపిస్తే, మరొకరికి పన్నులభారం, నిరుద్యోగం, పెరిగినఅప్పులు వంటివి సమస్యలుగా ఉంటాయి. వాటిని మీరు అర్థంచేసుకొని సమర్థవంతంగా వారితోమమేకమై, వారిలోనమ్మకం కలిగించాలని పిలుపునిచ్చారు. అప్పుడే మీకు, పార్టీకి మంచి పేరు వస్తుంది. ప్రజలసమస్యల పట్ల సంఘీభావం తెలియచేస్తే, వారికి ఒకబలం వస్తుంది. నాసమస్య తెలుగుదేశానికి తెలిసింది. మరో సంవత్సరం తర్వాతైనా అది పరిష్కారం అవుతుందనే నమ్మకం వారికి కలుగుతుంది. నేనుచెప్పింది విని వదిలేస్తానంటే కుదరదు.

**చైతన్యరథం**

చైతన్యరథం పార్టీపేపర్ మీకు వస్తుంది. మీరు ఎంత సేపు దాన్నిచదువుతున్నారో దాన్నికూడా తెలుసుకుంటున్నాం. రోజుకి 2,3 వీడియోలు పంపిస్తాం. వాటిని పదిమందికి అర్థ మయ్యేలాచెప్పి, వారిని చైతన్యం చేయాల్సింది మీరే.అని చంద్రబాబు చెప్పారు.

ఓటర్ వెరిఫికేషన్ చాలా ముఖ్యం. ప్రతి ఇంటినీ మ్యాపింగ్ చేస్తున్నాం. అది అయ్యాక ఇంట్లోని ఓటర్ల వివరాలతోపాటు, కుటుంబసారథి, బూత్ కమిటీ ఇన్ ఛార్జ్, రాష్ట్రపార్టీ అధికారప్రతినిధి మొత్తం వివరాలన్నీ ఉంటాయి. దానివల్ల సమాచారం ఆన్ లైన్లోఉంటుంది. ఎవరికి ఏసమా చారం అవసరమో వారికి అంతవరకు మాత్రమే యాక్సిస్ ఇస్తాం. ఎవరికి ఏసమస్య ఉన్నా ఆ సమస్యను తెలియచేస్తే, నేరుగా రాష్ట్ర పార్టీకి అది వస్తుంది. దాని ప్రకారం మేంకూడా కార్యాచరణ అమలుచేస్తాం. ప్రతికార్యకర్త రాజకీయ విశ్లేషకుడిగా తయారుకావాలి. సాధారణ ప్రజానీకానికి ఉన్నసమస్యలు వాటిలో దేన్ని టచ్ చేస్తే, ప్రజలు మీకు త్వరగా కనెక్ట్ అవుతారో తెలుసుకోవా లి. ఒక నాయకుడు ఎక్కువ పనిచేసినా తక్కువ ఓట్లువస్తాయి. ఒకరు తక్కువపనిచేసినా ఎక్కు వ ఓట్లు పడతాయి. కార్యకర్తల్లో నమ్మకం, ప్రజల్లో విశ్వాసం పొందడం మనకు ముఖ్యం. దానికి నాయకులప్రవర్తనే ముఖ్యమైనది. మా నాయకుడు మమ్మల్ని ఆదుకుంటాడనే భరోసా ఉంటేనే కార్యకర్తలు తెగించి పనిచేస్తారు అని చెప్పారు. జగన్ పని అయిపోయింది. అతను ఇర్ రిపేరబుల్ , మనది అన్ స్టాపబుల్. పులివెందులలో గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో మనజెండానే ఎగిరింది. అక్కడ కూడా జగన్ రెడ్డి పని అయిపోయిందన్నారు. మొన్నటివరకు 175 కి 175 అన్నాడు. ఇప్పుడు అతనికి మిగిలింది గుండుసున్నానే. మన గెలుపుతో వైసీపీలో లుకలుకలు మొదలయ్యాయి. ఆపార్టీ పతనం ప్రారంభమైంది. మీరు అలాచేయవద్దు. ప్రజలతో మమేకంకండి.వారితో వినయంగా ఉండండి. వారికష్టాలు, ఇబ్బందులకు సంఘీభావం తెలపండి. అప్పుడే మీపై వారికి ఆదరణ, విశ్వాసం కలుగుతుంది. త్వరలోనే నియోజకవర్గాల వారీగా మీతో మాట్లాడతాను. బాగా పనిచే స్తే మెచ్చుకుంటాను, తేడావస్తే కఠినంగానే ఉంటాను. తెలుగుదేశంపార్టీ ఆవిర్భావ సభను హైదరాబాద్ లో జరుపుకోబోతున్నాం. 42వ ఆవిర్భావదినో త్సవాన్ని రెండురాష్ట్రాలకు కలిపి హైదరాబాద్ లో నిర్వహిస్తున్నాం. 28వతేదీన పార్టీ పొలిట్ బ్యూరోసమావేశం నిర్వహిస్తున్నాం. మే28న మన నాయకుడి శతజయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించబోతున్నాం. ఒక యుగపురుషుడు పుట్టిన గడ్డ ఇది. తెలుగుజాతి ఉన్నంతకాలం ఎన్టీఆర్ ని గుర్తుంచుకుంటుంది. 5కోట్ల ప్రజల నినాదం సైకోపోవాలి.. సైకిల్ రావాలి. పంచుమర్తి అనురాధ వీరవనిత, ఆమెను వైసీపీ చిల్లర బ్యాచ్ దారుణంగా ట్రోల్ చేశారు. అనురాధ గెలుపు కుక్కకాటుకి చెప్పుదెబ్బలా నిలిచింది."అని చంద్రబాబు నాయుడు అన్నారు.

ఉత్తరాంధ్ర

చైతన్యరథం

https://www.telugudesam.org/

జగన్‌కి ఇచ్చిన ఒక్క ఛాన్స్ అయ్యిపోయిందని స్పష్టమైన తీర్పుకు ఇది సంకేతం. వైసిపికి పతనానికి ఆరభం ఇది. ఎక్కడా సౌండ్ లేకుండా వైసిపికి రౌండ్ పడింది. ఇది టిడిపి గెలుపునకు నాంది.

– కూన రవికుమార్, మాజీ ఎమ్మెల్యే



## ఎమ్మెల్సీ విజయోత్సవ సంబరాల్లో మాజీ మంత్రి కోండ్రు



మాజీ మంత్రి తెలుగుదేశం పార్టీ రాజాం నియోజకవర్గం ఇన్చార్జి కోండ్రు మురళీమోహన్ ఆధ్వర్యంలో నియోజక వర్గం నాలుగు మండలాల నాయకులతో కలిసి టిడిపి కార్యాలయం నుండి అంబేద్కర్ జంక్షన్ వరకు ఎమ్మెల్సీ విజయోత్సవ సంబరాలు నిర్వహించి తెదేపా పార్టీ కార్యాలయం నుండి అంబేద్కర్ జంక్షన్ వరకు భారీగా ర్యాలీ నిర్వహించి ఎమ్మెల్సీ విజయోత్సవ సంబరాలు ఘనంగా నిర్వహించారు. అనంతరం మీడియాతో కోండ్రు మాట్లాడుతూ అరాచక వైసీపీ ప్రభుత్వం పై ప్రజల్లో తిరుగుబాటు మొదలయ్యిందని అన్నారు.శాసనసభ కోటాలో ఎమ్మెల్సీగా గెలుపొందిన సోదరి పంచుమర్తి.అనురాధ విజయంతో టిడిపిలో నూతన ఉత్సాహంతో పాటు ప్రజల్లో మార్పు మొదలయ్యిందన్నారు. రాష్ట్రాభివృద్ధి కోరుకునే వారందరూ తెలుగుదేశం పార్టీ గెలవాలని కోరుకుంటున్నారని సొంత పార్టీ నేతలే ఈ వైసీపీ నిరంకుశత్వం వైఖరిపై విసుగెత్తి పోతున్నారన్నారు. పంచాయతీ మున్సిపాలిటీ స్థానిక సంస్థల్లో గెలిచాం అంటూ వైసీపీ నేతలు హడావిడి చేసి దొంగ ఓట్లు వేసి ఎలా గెలిచి హడావిడి చేసి ఇప్పుడు నైరాశ్యంలో వైసీపీ ప్రభుత్వం ఉందని.రాబోయే రోజుల్లో వైసీపీ ప్రభుత్వాన్ని సాగనంపే రోజులు దగ్గరలోనే ఉన్నాయని ఎద్దేవా చేశారు.వైసీపీ ప్రభుత్వం అవినీతి దోపిడీ అక్రమాలను ప్రజలంతా గమనిస్తున్నారని ఇప్పుడు ఈ శాసన మండలి ఎన్నికల్లో తేటతెల్లం కావడంతో వైసీపీ నేతల్లో గుబులు మొదలయ్యిందన్నారు. సాధారణ ఎన్నికల ముందు లభించిన ఈ విజయం టిడిపి లో నూతనోత్సాహాన్ని రేకెత్తిస్తే, వైసీపీని వైరాశ్యంలో ముంచెత్తిందని కోండ్రు అన్నారు. వైసీపీకి ఈ ఎన్నికలో ఓటమి మరణశాసనమే.రాష్ట్రంలో 108 అసెంబ్లీ నియోజకవర్గాలలో జరిగిన పట్టభద్రుల నియోజకవర్గం ఎన్నికలలో విద్యావంతుల తీర్పుతో వైసీపీ కౌంట్ డౌన్ లో తొలి అడుగు పడిందని ఇప్పుడు శాసన సభ్యులు ఎన్నికలతో గెలుపొందిన పంచుమర్తి.అనురాధ గెలుపుతో సీఎం జగన్ మోహన్ రెడ్డి కి చెంపపెట్టుగా మారిందన్నారు. ఒక వైపు ప్రజలు, మరోవైపు సొంత పార్టీ ప్రజాప్రతినిధులు సైతం ఎదురు తిరగటంతో వైసీపీ కారుడుమెట్లు పైకి చేరుకుంది. రాబోయే రోజుల్లో తెలుగుదేశం పార్టీ ను ప్రజలు ఆదరించి చంద్రబాబును ముఖ్యమంత్రిని చేస్తారని కోండ్రు ఆకాంక్షించారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటమితో జగన్‌కు దిమ్మ తిరిగింది : అచ్చెన్నాయుడు



మొన్నటి పట్టభద్రుల, నిన్నటి ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల్లో జరిగిన పరాభవంతో జగన్ కు దిమ్మతిరిగిపోయిందని టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు కింజారపు అచ్చెన్నాయుడు ఎద్దేవా చేశారు. అవమానభారంతో కుంగి బోతున్న జగన్ ముందస్తు ఎన్నికలకు వెళ్లే అవకాశం ఉందని ఆయన పేర్కొన్నారు. అందుకు తెలుగుదేశం పార్టీ సదా సిద్ధంగా ఉందని ఆయన అన్నారు. సంవత్సరం ముందు కేసులు పెడతారని అనుకుంటున్నాం. కానీ ఇప్పుడు కష్టాలు దాటి ఎమ్మెల్సీ స్థానాల్లో విజయం సాధించాం. వచ్చే ఎన్నికల్లో మేం తెలుగుదేశం పార్టీ 125 స్థానాలు గెలవడం ఖాయమని ఆయన అన్నారు. రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలు వైసిపి పాలనపై విరక్తి కలిగిందని. తగిన గుణపాఠం చెప్పేందుకు ప్రజలు కూడా ఎన్నికలు ఎప్పుడు వస్తాయా అని ఎదురు చూస్తున్నారని ఆయన అన్నారు. అరాచక పాలన పాలన సాగిస్తూ నియంతలను మించిపోయిన జగన్ ప్రజలు తగిన బుద్ధి చెబుతారని చెప్పారు.

## ప్రొద్దుటూరులో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమం



ప్రొద్దుటూరు మున్సిపాలిటీ పరిధిలోని 19 వార్డులో తిరిగి ప్రభుత్వ వైఫల్యాలను ప్రొద్దుటూరు నియోజకవర్గ తెలుగదేశం పార్టీ ఇంచార్జి డా.జి.వి ప్రవీణ్ కుమార్ రెడ్డి ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో వివరించారు. ఈ కార్యక్రమంలో ఫిట్టర్ రఫీ . రాష్ట్ర మైనార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి ముల్ల అలిబేగ్.రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ముక్తియార్.రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి తాటి శ్రీనివాసుల యాదవ్, రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి నల్లబోతుల నాగరాజు, విమల్, ఖలీల్ భాషా, మస్తాన్ గోలే, తమ్మిశెట్టి శ్రీనివాసులు.పెన్నా నగర్ మజీద్.టిడిపి నాయకులు కార్యకర్తలు నందమూరి అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



ఎమ్మెల్సీ ఎన్నికల్లో పంచుమర్తి అనురాధ గెలుపు సందర్భంగా రంపచోడవరం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్యే శ్రీమతి వంతల రాజేశ్వరి పిలుపుమేరకు రంపచోడవరం మండల నాయకుల విజయోత్సవ సంబరాలు.



విజయనగరం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్సీగా శ్రీమతి పంచుమర్తి అనురాధ విజయం సాధించిన సందర్భంగా విజయనగరం పార్టీ కార్యాలయం అశోక్ బంగ్లా వద్ద పార్టీ శ్రేణులు అందరు విజయోత్సవాలు నిర్వహించుకోవడం జరిగింది.

## టిడిపి పడిలేచిన కెరటం : గంటా శ్రీనివాసరావు



టిడిపి పడిలేచిన కెరటం. దేవుడు చక్కగా స్క్రిప్ట్ ఇచ్చాడు. 23 సంఖ్య తమకు కలిసివచ్చేటట్లు చేశాడు. హిందూపురం నుంచి ఇచ్చాపురం వరకూ ఒకటే గాలి వీచిందని. టిడిపికి ఆకర్షణ పెరిగిందని విశాఖ ఉత్తర ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికలు సెమీఫైనల్స్ అని వైసిపి వారే అన్నారు. సెమీస్‌లో ఓడిపోతే ఇక ఫైనల్స్ లో స్థానం వుండదు. వైసిపి కి ఇది తీవ్రమైన ప్రతికూల ఫలితాలు. జగన్ కి ఇచ్చిన ఒక్క ఛాన్స్ అయ్యిపోయిందని స్పష్టమైన తీర్పుకు ఇది సంకేతం. వైసిపికి పతనానికి ఆరభం ఇది. ఎక్కడా సౌండ్ లేకుండా వైసిపికి రౌండ్ పడింది. ఎమ్మెల్సీ అనూరాధను గెలిపించారు. సీనియర్ మినిస్టర్లను ఉపయోగించి మాక్ పోలింగ్ నిర్వహించినా ఫలితం లేకపోయింది. లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రతో వరుసగా విజయాలే వస్తున్నాయి. విశాఖ పార్లమెంటరీ నియోజకవర్గం అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ మాట్లాడుతూ 108 నియోజకవర్గాల నుంచి గ్రాడ్యుయేట్ లు పెద్దెత్తున పాల్గొని టిడిపిని గెలిపించారు. ఆ పార్టీలో వున్న వారు కూడా నేడు టిడిపి అధికారంలోకి రావాలని కోరుకుంటున్నారన్నారు. 23 తేదీన 23 మంది ఎమ్మెల్యేలతో టిడిపి గెలవడం ఒక సందేశం. నియంతలా పాలించారు కాబట్టి జగన్ ను సాగనంపడానికి అందరూ చూస్తున్నారు. సమావేశం లో శాసనసభ మాజీ సభ్యులు దక్షిణ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ గండి బాబ్జి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నజీర్ అహ్మద్ తెలుగుదేశం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పాశర్ల ప్రసాద్ మాట్లాడారు. ఉత్తర నియోజకవర్గం ఇంచార్జ్ చిక్కాల విజయబాబు కార్పొరేటర్ గొలగాని వీరారావు. తెలుగు యువత అధ్యక్షులు వలిశెట్టి తాతాజీ, మాజీ కార్పొరేటర్ పైలా ముత్యాల నాయుడు, ఈతల పాక సుజాత, విల్లూరి చక్రవర్తి పొడుగు కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గంటా శ్రీనివాసరావు కేక్ కట్ చేసి నాయకులకు కార్యకర్తలకు తినిపించారు.

## ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి

crnews.tdp@gmail.com

గోదావరి

చైతన్యరథం

https://www.telugudesam.org/



> అధికార ప్రభుత్వ పాలనపై ప్రజలు, నాయకులు అందరూ విసిగి పోయారు. ఎమ్మెల్సీ ఎన్నికలతో టీడీపీ విజయకేతనం ఎగరేసింది. ఇక జగన్ ప్రభుత్వానికి ఓటమి ఖాయం. చంద్రబాబు సీఎం అవ్వడం తథ్యం.
>
> \- బండారు సత్యానందరావు ,రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు

# పంచుమర్తి అనురాధకు అభినందనలు

## రామచంద్రపురం నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ రెడ్డి సుబ్రహ్మణ్యం



రామచంద్రపురం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్సీగా విజయం సాధించిన శ్రీమతి పంచుమర్తి అనూరాధకి అభినందనలు తెలుపుతూ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ రెడ్డి సుబ్రహ్మణ్యం కేక్ కటింగ్ నిర్వహించినారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికార ప్రభుత్వ పాలనపై ప్రజలు, నాయకులు అందరూ విసిగి పోయినారనేందుకు నిదర్శనమే. నిన్న జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికలలో మరియు మొన్న జరిగిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో కూడా మా నాయకుడు బలపరిచిన అభ్యర్థులు గెలుపొందడంతో విద్యావంతులు ఈ ప్రభుత్వ పాలనకు బుద్ధి చెప్పారని, అలాగే రేపు 2024లో జరిగే ఎన్నికలలో ప్రజలు మా నాయకుడు చంద్ర బాబు నాయుడుని ముఖ్యమంత్రిగా గెలిపించడం ఖాయమని అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికలలో గెలుపొందిన అభ్యర్థులందరికి మా రామచంద్రపురం నియోజకవర్గం టిడిపి తరపున శుభాకాంక్షలు తెలుపుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గరికపాటి సూర్యనారాయణమూర్తి, మేడిశెట్టి రవికుమార్ , కొత్తపల్లి శ్రీనుబాబు, మేడిశెట్టి సూర్యనారాయణ, కడియాల రాఘవన్ , నండూరి ఫణికుమార్, పితాని వీరభద్రరావు, మరివాడ సూరిబాబు, చింతపల్లి అర్జున్ , జాస్తి విజయలక్ష్మి చక్రవర్తి , బళ్ళ లక్ష్మి, వంజరపు రాజేశ్వరి,విజయరాజు దుర్గాదేవి, దొమ్మలపాటి విజయలక్ష్మి, కొసనా శ్రీనివాస రావు, ఈదల దొరబాబు, వనుం చంటి, మురమళ్ళ రాంబాబు, గుణ్ణం వినోద్, ఉండవల్లి కృష్ణ చౌదరి, పంపన శ్రీనివాసరావు,అనుసూరి సత్యనారాయణ, పితాని శ్రీను, శ్రీహరి చౌదరి, వలీ, మేడిశెట్టి శ్రీను, పాలిక ఏడుకొండలు, గుబ్బల సదాశివ,నురుకుర్తి తరుణ్ తదితరులు పాల్గొన్నారు.



# బడేటి ఆధ్వర్యంలో టిడిపి సంబరాలు

ఎమ్మెల్యే కోట ఎమ్మెల్సీ ఎన్నికలలో టిడిపి అభ్యర్థి పంచుమర్తి అనురాధ అద్భుతమైన విజయం సాధించినందుకు గాను ఏలూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ బడేటి రాధాకృష్ణయ్య (చంటి) ఆధ్వర్యంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున బడేటి క్యాంపు కార్యాలయానికి చేరుకొని సంబరాలు జరుపుకొని మిఠాయిలు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో ,బడేటి చంటి మాట్లాడుతూ ఈ విజయం చంద్రబాబు నాయుడు నాయకత్వ పటిమకి నిదర్శనం అని ఆయన కొనియాడారు,జగన్ ప్రజా వ్యతిరేక పాలనకు ఇది నిదర్శనం అని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు ,మాజీ ప్రజా ప్రతినిధులు ,టీడీపీ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నిడదవోలులో ఎమ్మెల్సీ విజయోత్సవ సంబరాలు



తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరం పార్లమెంట్ పరిధిలోని నిడదవోలు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎలక్షన్స్‌లో శ్రీమతి పంచుమర్తి అనురాధ అనూహ్య విజయంతో నిడదవోలు నియోజకవర్గంలో నియోజకవర్గ ఇంచార్జ్ కుందుల వీర వెంకట సత్యనారాయణ ఆధ్వర్యంలో టీడీపీ పార్టీ నాయకులు , కార్యకర్తలు కేకును కట్ చేసి తమ ఆనందోత్సవాన్ని , పార్టీ విజయోత్సవాన్ని పంచుకున్నారు. ఈకార్యక్రమంలో నారా చంద్రబాబు చాణక్యత మరోక్కసారి చూపించారని. ఈ విజయం టీడీపీ పార్టీ మరియు నార చంద్రబాబు నాయుడుకి దక్కుతుందని అన్నారు.

# రాబోయే ఎన్నికల్లో వైసిపి పతనం ఖాయం




రాబోయే ఎన్నికల్లో వైసీపీకి ఓటమి ఖాయమని శాసనమండలి మాజీ డిప్యూటీ చైర్మన్ రెడ్డి సుబ్రహ్మణ్యం అన్నారు. ఎమ్మెల్యే కోటాలో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో టిడిపి అభ్యర్థి పంచుమర్తి అనురాధ విజయం సాధించడం పై ఆయన మీడియాతో మాట్లాడారు.గత ఎన్నికల్లో టిడిపి తరపున 23 మంది ఎమ్మెల్యేలుగా గెలిచారని అయితే కొంతమందిని జగన్మోహన్ రెడ్డి ప్రలోభాలకు గురిచేసి తన వైపు లాక్కున్నారన్నారు.అయితే నేడు జరిగిన ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల్లో 23 మంది ఎమ్మెల్యే ఓట్లు అనురాధకు పడ్డాయన్నారు.ఈ విజయం జగన్మోహన్ రెడ్డికి చంప పెట్టని ఎద్దేవా చేశారు. ఎమ్మెల్సీ ఎన్నికలతో ప్రారంభమైన విజయభేరి 2024 ఎన్నికల్లోను కొనసాగి టిడిపి అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. వైసిపి పార్టీ బంగాళాఖాతంలో కలవడం తధ్యమన్నారు.

# 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమంలో బూరుగుపల్లి



నిడదవోలు తెలుగుదేశం పార్టీ మాజీ ఎమ్మెల్యే బూరుగుపల్లి శేషారావు ఆధ్వర్యంలో నిడదవోలు మండలం సమిశ్రగూడెం గ్రామంలో తెలుగు దేశం చేపడుతున్న 'ఇదేం కర్మ రాష్ట్రానికి' అనే కార్యక్రమంలో పాల్గొని జగన్ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక కార్యక్రమాలను గురించి తెలియజేశారు . ఈ కార్యక్రమంలో నిడదవోలు మండల అధ్యక్షుడు వెలగని సూర్యారావు ,పట్టణ అధ్యక్షుడు పంచదార దుర్గ ప్రసాద్ ,గోపాలకృష్ణ ,మరియు శివరామకృష్ణ ,ప్రజలు,కార్యకర్తలు పాల్గొన్నారు.



ద్వారక తిరుమల పాలెం గ్రామంలో ఎమ్మెల్సీ అభ్యర్థి పంచుమర్తి అనురాధ విజయోత్సవ కార్యక్రమంలో ఘనంగా కేక్ కట్ చేసిన తెలుగుదేశం పార్టీ గోపాలపురం నియోజకవర్గం ఇన్చార్జి శ్రీమద్దిపాటి వెంకటరాజు, కార్యకర్తలు ఘనంగా చేయడం జరిగింది.

# విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చేయాలని వినతి : పూల బాబా ఫక్రుద్దీన్



బుక్కరాయసముద్రం, జన చైతన్య కాలనీలో విద్యుత్తు సరఫరాలో అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని సంబంధించిన అసిస్టెంట్ ఇంజినీర్‌కు జిల్లా టీడీపీ మైనార్టీ కమిటీ కార్యనిర్వాహక కార్యదర్శి పూల బాబా ఫక్రుద్దీన్ వినతిపత్రం సమర్పించారు. కాలనీయందు అధిక సంఖ్యలో దాదాపు 300 ముస్లిం మైనారిటీ కుటుంబికులు నివసిస్తున్నారు. రంజాన్ మాసంలో విద్యుత్తు సరఫరాలో సమస్యలు వస్తే మసీదులందు నమాజా కు తీవ్ర అంతరాయం కలుగుతుంది. అంతేకాకుండా ఉపవాసం ఉన్న కుటుంబాలకు వంటలు చేయుటకు, నీటి సరఫరాకు ఇబ్బందులు ఎదురవ్వడం జరుగుతుంది. అందువలన విద్యుత్తు సరఫరా వైర్లు పరిశీలించి, విద్యుత్తు సరఫరా లో అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని పూల బాబా ఫక్రుద్దీన్ కోరారు.

# ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి

crnews.tdp@gmail.com

# మైనార్టీ సంక్షేమ ప్రదాత చంద్రబాబు : మహమ్మద్ అనిఫ్



గడచిన 3.5 ఏళ్లలో మైనార్టీల సంక్షేమానికి వైఎస్సార్సీపీ ప్రభుత్వం 22 వేలు ఖర్చు పెట్టింది అని ఉప ముఖ్యమంత్రి మైనార్టీ శాఖ మంత్రి శ్రీ అంజాద్ బాషా ప్రకటించడం హాస్యస్పందంగా ఉందని మైనర్టి నేత మహమ్మద్ అనిఫ్ అన్నారు.

అమరావతి

చైతన్యరథం

https://www.telugudesam.org/



ఈ వైసీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత అర్హులకు అందవలసిన పథకాలను కూడా వారికి దూరం చేసి ప్రజలకు నరకం చూపిస్తున్నారు.కరెంటు 200 యూనిట్లు ఫ్రీగా ఇస్తానని చెప్పి ఈరోజు 200 యూనిట్లు ఎక్కువ కాలిస్తే పెన్షన్ రాదని కుంటి సాకులు చెబుతున్నారు. - బోండ ఉమామహేశ్వరరావు

## ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి

crnews.tdp@gmail.com

## ఇన్‌చార్జిల పోరాటం అభినందనీయం



వైసిపి అరాచక అక్రమాలపై క్లస్టర్, యూనిట్, నియోజకవర్గ ఇన్చార్జిల పోరాటం మరువలేనిది. జోన్ 3 క్లస్టర్, యూనిట్ ఇన్చార్జిలతో బిజెపి ఆఫీస్ పక్కనగల సి కె కన్వెన్షన్ లో టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడుతో నరసరావుపేట నియోజక వర్గ రాజకీయ పరిణామాలపై చదలవాడ అరవిందబాబు చర్చించారు. జోన్ 3 మీటింగ్‌లో చంద్రబాబు మాట్లాడుతూ. వైసిపి అవినీతి అక్రమాలపై అలుపెరగని పోరాటం చేస్తున్న తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, క్లస్టర్, నియోజకవర్గ, యూనిట్ ఇన్చార్జిల పోరాటం అభినందనీయమని అన్నారు.



తెలుగుదేశం పార్టీ బీసీ నాయకురాలు పంచుమర్తి అనురాధ ఎమ్మెల్సీగా విజయం సాధించిన సందర్భంగా తిరువూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి శావల దేవదత్ ఆధ్వర్యంలో మధిర రోడ్డులోని అన్న నందమూరి తారకరామారావు విగ్రహం వద్ద బాణసంచ కాల్చి, మిఠాయిలు పంచుకొని విజయోత్సవ సంబరాలుజరుపున్నారు. ఈ కార్యక్రమంలో తిరువూరు నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు నల్లగట్ల స్వామిదాస్, పట్టణ పార్టీ అధ్యక్షులు బొమ్మసాని ఉమా మహేష్ , మాజీ ఏఎమ్సి చైర్మన్ తాళ్లూరి తదితరులు పాల్గొన్నారు.



నందిగామ పట్టణం గాంధీ సెంటర్ నందు పట్టణ టిడిపి కౌన్సిలర్లు, మహిళ నేతలు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులతో కలిసి ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ గెలుపు సంబరాలలో పాల్గొన్న మాజీ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య .



విజయవాడ తూర్పులో ఎమ్మెల్సీ గెలుపు సంబరాలను ఘనంగా నిర్వహిస్తున్న నాయకులు, కార్యకర్తలు.

## వైసిపిపై వీరోచితంగా పోరాడిన అనురాధ: దేవినేని ఉమ



రాష్ట్రంలో మూడు ప్రాంతాల్లో 9 ఉమ్మడి జిల్లాల్లో 108 నియోజకవర్గాల్లో ముగ్గురు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీలుగా మంచి మెజారిటీతో గెలవడం జరిగింది. బీసీ పద్మశాలి కుటుంబానికి చెందిన పంచమర్తి అనురాధ విజయవాడ మేయర్ గా పనిచేసారు. పార్టీ ఓడిన మొదటి రోజు నుంచి కూడా మహిళా సోదరీమణి పంచమర్తి అనురాధ చాలా ధైర్యవంతంగా సీనియర్లు కూడా మాట్లాడని విధంగా వీరోచితంగా పార్టీ కోసం జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ అవినీతిని ఎండగట్టడంలో ఆరోగ్యాన్ని కూడా లెక్కపెట్టకుండా తెలుగుదేశం పార్టీ పోరాటంలో అనురాధ అందరికన్నా ముందు ఉన్నారు. జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు ఎమ్మెల్యే కోట ఎమ్మెల్సీ ఎన్నికల్లో పంచుమర్తి అనురాధని నిలబెట్టడం జరిగింది. దేవుడు స్క్రిప్ట్ చూడండి 23వ తేదీ 23 సంవత్సరం 23 ఓట్లతో తెలుగుదేశం పార్టీ గెలిచింది జగన్ రెడ్డి ఇదే దేవుడి స్క్రిప్ట్ అంటే. జగన్మోహన్ రెడ్డి అహంకారంగా మాట్లాడి నాలుగేళ్లు పూర్తి కాలేదు 46వ నెలలో ఉన్నావు. 12 నెలల ముందే నాలుగు సంవత్సరాలు తిరగకుండానే నీకు దేవుడు స్క్రిప్ట్ కనపడింది. జగన్ రెడ్డికి సవాల్ విసురుతున్నాం నువ్వు ఎప్పుడు ఎన్నికలకు వచ్చినా .. నేను మొదటి నుంచి చెబుతున్నా 151 లో రెండు ఒకట్లు ప్రజలు తీయటానికి సిద్ధంగా ఉన్నారని టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాజీ మంత్రి దేవినేని ఉమా అన్నారు.

## విజయవాడ సెంట్రల్‌లో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి'



ఇదేమి -ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా ఇదేం-ఖర్మ మన మహిళలకు - మన డివిజన్ కి అంటూ విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ పరిధి లోని 28వ శ్రీ నగర్ ఫస్ట్ లైన్ నుండి ఇంటింటికి వెళ్లి ప్రజల సమస్యలు తెలుసుకోవడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు సెంట్రల్ నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు బొండా ఉమామహేశ్వరరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా బొండా ఉమ మాట్లాడుతు ఈరోజు మహిళల సమస్యలు తెలుసుకోవడానికి ఇంటి-ఇంటికి వెళ్తుంటే మహిళలు హారతులతో నీరాజనం పలుకుతున్నారు. అలాగే తమ బాధలు చెప్పుకుంటున్నారని. ఈ వైసీపీ ప్రభుత్వం వల్ల ప్రజలు నానా అవస్థలు పడుతున్నారని అన్నారు. దీనికి తోడు ఎప్పుడు కూడా గత ప్రభుత్వాలు ఏవి కనీవినీ ఎరుగని రీతిలో కరెంటు చార్జీలు, ఇంటి పన్ను ,నీటి పన్ను, అలాగే ఎప్పుడు కలలో కూడా ఊహించలేనటువంటి చెత్త మీద పన్నేసినటువంటి ఈ ప్రభుత్వం ప్రజలపై మరింత భారాన్ని మోపుతుంది అని తెలియజేశారు. అలాగే గ్యాస్ బండ 1130 రూపాయలు నుంచి 1200 కు పెంచేసి ఈ రాష్ట్ర ప్రభుత్వం మహిళల మీద తీరని భారాన్ని మోపుతుందని అన్నారు.

## దెబ్బతిన్న పంటల పరిశీలన



గత వారం రోజులుగా కురుస్తున్న భారీ గాలులు, వర్షాల కారణంగా దెబ్బతిన్న పంటను ఏ కొండూరు మండలం గొల్లమందల గ్రామం లో గ్రామ రైతులతో కలిసి నేలకొరిగిన పంటను విజయవాడ పార్లమెంట్ అధ్యక్షులు శ్రీ నెట్టెం రఘురాం , తిరువూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి శావల దేవదత్ , నియోజకవర్గ పరిశీలకులు చిట్టాబత్తిన శ్రీనివాసరావు (చిట్టిబాబు), విజయవాడ పార్లమెంట్ తెలుగు రైతు అధ్యక్షులు చెరుకూరి రాజేశ్వరరావు కలిసి దెబ్బతిన్న పంటను పరిశీలించారు. ఈ సందర్భంగా ఇన్ ఛార్జి శ్రీ శావల దేవదత్ మాట్లాడుతూ ఎకరానికి యాభై వేలు చొప్పున పెట్టుబడి పెడితే కనీసం వారికి ఈ వైసీపీ ప్రభుత్వం పంట నష్టం ధర కూడా ఇవ్వకుండా ఎకరానికి 4 వేల రూపాయల చొప్పున అది కూడా కొంతమందికే ఇవ్వడం అనేది ఖండిస్తూ తక్షణమే అధికారులను పంపించి పంట నష్ట పడిన రైతుకు పరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గద్దె కృష్ణారెడ్డి, వనపర్ల డేవిడ్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## రాబోయే రోజుల్లో వైసిపికి బుద్ధి చెప్పడానికి ప్రజలు సిద్ధంగా వున్నారు: ప్రత్తిపాటి



జగన్మోహన్ రెడ్డిని ఇంటికి పంపించడానికి ఈ రాష్ట్ర ప్రజలు సిద్ధంగా ఉన్నారు. ఆ పార్టీ శాసనసభ్యులు ఆయన మాట వినే పరిస్థితి లేదు. ఈ రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిన జగన్ రెడ్డికి పట్టభద్రులు బుద్ధి చెప్పారని, ఆ పార్టీ శాసనసభ్యులు కూడా బుద్ధి చెప్పారని రేపు రాబోయే ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలు కూడా బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని, చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావడం ఖాయమని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. నాదెండ్ల మండలం సాతులూరు గ్రామంలో జరిగిన రెడ్డి పేరంటాలమ్మ తల్లి తిరుణాల్లో పాల్గొని ప్రసంగిస్తున్న తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ మంత్రివర్యులు గౌరవనీయులు ప్రత్తిపాటి పుల్లారావు గారు ఈ రాష్ట్రంలో రైతాంగం కష్టాల్లో ఉంది పంట నష్టపోయిన రైతులకు పంట నష్టపరిహారం కూడా అందడం లేదు రైతాంగాన్ని జగన్ రెడ్డి ప్రభుత్వం గాలికి వదిలేసింది , జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని ఇంటికి పంపిస్తేనే ఈ రాష్ట్రానికి మంచి రోజులు వస్తాయి చంద్రబాబు నాయుడు గారి ముఖ్యమంత్రి కావాలని రాష్ట్ర ప్రజలు కోరుకుంటున్నారు

చైతన్యరథం

https://www.telugudesam.org/



రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ విజయం పరంపర కొనసాగుతుంది. ఇలాగే ముందుకు సాగుతూ రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అఖండమైన మెజార్టీతో గెలిచి ప్రభుత్వం ఏర్పాటు చేస్తుంది.

– ఆలపాటి రాజేంద్రప్రసాద్, మాజీ మంత్రి

## టిడిపి అభ్యర్థి పంచుమర్తి అనురాధ సంచలన విజయం

### అంబరాన్నంటిన టిడిపి నేతల సంబరాలు

శాసన సభ్యుల కోటా ఎమ్మెల్సీ ఎన్నికలలో మా నాయకుడు చంద్రబాబు నాయుడు బలపరిచిన అభ్యర్థి పంచమర్తి అనురాధ గెలుపొందిన సందర్భంగా మా గూడూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ తరపున అభినందనలు తెలుపుతున్నామని పట్టణ అధ్యక్షులు పులిమి శ్రీనివాసరావు అన్నారు. శాసన సభ్యుల ఎమ్మెల్సీ ఎన్నికలలో శ్రీమతి పంచమర్తి అనురాధ గెలుపొందిన సందర్భంగా మాజీ శాసన సభ్యులు,పాశింసునీల్ కుమార్ ఆదేశాల మేరకు పార్టీ కార్యాలయం నందు పట్టణ అధ్యక్షులు పులిమి శ్రీనివాసరావు నాయకులతో కలసి ప్రెస్ మీట్ నిర్వహించారు. మీడియాతో ఆయన మాట్లాడుతూ ఈ అధికార ప్రభుత్వ పాలనపై ప్రజలు నాయకులు అందరూ విసిగి పోయిన్నారనెందుకు నిదర్శనమే. నిన్న జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికలలో మరియు



మొన్న జరిగిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో కూడా మా నాయకుడు బలపరిచిన అభ్యర్థులు గెలుపొందడం. మొన్న చదువుకున్న విద్యావంతులు ఈ ప్రభుత్వ పాలనకు బుద్ధి చెప్పారన్నారు. అలాగే రేపు 2024 లో జరిగే ఎన్నికలలో ప్రజలు మా నాయకుడు చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రిగా గెలిపించడం ఖాయమని అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికలలో గెలుపొందిన అభ్యర్థులందరికి మా గూడూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ తరపున శుభాకాంక్షలు తెలుపుకుంటున్నామని ఆయన అన్నారు.

## పంచుమర్తి అనురాధ గెలుపుపై టిడిపి సంబరాలు



రాష్ట్రంలో జరిగిన ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల్లో టిడిపి అభ్యర్థి పంచమర్తి అనురాధ గెలుపును పురస్కరించుకుని సిటీ ఇంచార్జ్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి సూచనలతో నెల్లూరు సిటీ పరిధిలోని పప్పులవీధి కూడలి లో 8,9 డివిజన్ల క్లస్టర్ ఇంచార్జ్ కువ్వారపు బాలాజి తెలుగుదేశం పార్టీ స్థానిక ఆర్యవైశ్య నాయకులు బ్రహ్మం గుప్తా,కొండా ప్రవీణ్, శేషయ్య, దర్శి హరికృష్ణ, బవనాసి సురేష్‌తో కలసి పప్పుల వీధి వినాయక స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు పెద్ద ఎత్తున బాణాసంచాను కాల్చి మిఠాయిలు తినిపించుకుని సంబరాలు చేసుకొని 2024లో మా అధినేత నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావడం ఖాయం అని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా కువ్వారపు బాలాజీ మీడియాతో మాట్లాడుతూ రాస్త్రంలో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికలతో తెలుగుదేశం ప్రభంజనం మొదలైందని రాబోవు రోజులలో ఈ ప్రభంజనం లో జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం కొట్టుకొని పోవడం. చంద్రబాబు. నాయుడు తిరిగి అఖండ విజయంతో ముఖ్యమంత్రి కావడం ఖాయమని తెలియజేశారు.

## అనురాధ గెలుపుపై హిందూపురంలో సంబరాలు



ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీ అనురాధ 23 ఓట్లతో గెలిచినందుకుగాను సదరి విజయకేతనం ఎగరేస్తూ హిందూపురం రూరల్ మండలం కన్వీనర్ అశ్వర్థ నారాయణ రెడ్డి సంబరాలు జరుపుకున్నారు. పార్టీ కార్యకర్తల్లో ఆనందోత్సవాలు జరుపుకొనుటకై మిట్ట మీద పల్లి గేట్ యందు గల ఎన్టీఆర్ విగ్రహంనకు, తూము కుంట చెక్ పోస్ట్ నందుగల ఎన్టీఆర్ విగ్రహాలకు పూల మాలలు వేసి స్వీట్లు పంచి, టపాసులు కాల్చి సంబరాలు జరిపారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ అశ్వర్థ నారాయణ రెడ్డి ,హెచ్ఎం రాము, బేవనల్లి ఆనంద్, పూలకుంట రామకృష్ణ రెడ్డి, ప్రదీప్ కుమార్, చిన్న వీరప్ప, కేఎల్ ఆదినారాయణ, ఎక్స్.జెడ్పీటీసీ శ్రీరాములు, హనుమంత రాయుడు, గోపాల్ రెడ్డి, టీజీ నాగరాజ్ . నారాయణరెడ్డి, నక్కలపల్లి అంజన్ రెడ్డి, బాలంపల్లి సత్యనారాయణ రెడ్డి, జయరాం, చిన్నారెడ్డి, రామకృష్ణ, మలుగూరు శంకం, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేశారు.

## అనురాధ అఖండ మెజార్టీతో గెలవడం సంతోషం



గూడూరు నగర పంచాయతీలో ఎమ్మెల్యే కోట ఎమ్మెల్సీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి పంచపర్తి అనురాధ అఖండమైన మెజార్టీతో గెలవడం పట్ల గూడూరు కోట్ల టీమ్ టిడిపి ఆధ్వర్యంలో కర్నూల్ పార్లమెంటు తెలుగు యువత కార్యదర్శి చరణ్ కుమార్ ఆధ్వర్యంలో అంబరాన్ని అంటిన సంబరాలు జరుపుకున్నారు. ముందుగా గూడూరు బస్టాండ్ ఆవరణంలో బాణాసంచా పేల్చి స్వీట్లు పంచ హర్షాన్ని వ్యక్తం చేశారు.



## ఘన విజయం సాధించిన పంచమర్తి అనురాధకు శుభాకాంక్షలు

సత్యవేడు నియోజకవర్గం, సత్యవేడు మండలం ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా ఘన విజయం సాధించిన పంచుమర్తి అనురాధకి శుభాకాంక్షలు తెలుపుతూ సత్యవేడు మండల పార్టీ అధ్యక్షుడు కె ప్రవీణ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో టపాసులు పేల్చి స్వీట్స్ పంచుకొని ఘనంగా సంబరాలు జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే హేమలత,మాజీ మండల అధ్యక్షుడు భాష, సీనియర్ నాయకులు మోహన్, షణ్ముఖగం, తిరుపతి పార్లమెంట్ అనుబంధ కమిటీ సభ్యులు సంపత్ కుమార్ యాదవ్, దిలీప్, దాహుద్, కృష్ణ చైతన్య, ప్రభాకర్ రెడ్డి, కోటిరెడ్డి, త్యాగమూర్తి, శశి మోహన్ నాయుడు, గోవింద్ చౌదరి, రవి, మణినాయుడు,గిరి,గుర్రప్ప, మధు యాదవ్, ప్రసాద్ రెడ్డి, ధన, జ్యోతిష్యవరన్, కార్తీక్, గుణ, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. జై తెలుగుదేశం, జై నారా చంద్రబాబునాయుడు నాయకత్వం వర్ధిల్లాలి.



ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల్లో పంచుమర్తి అనురాధ 23 ఓట్ల తో గెలిచిన సందర్భంగా ఉదయగిరిలో టీడీపీ నేతలు బాణ సంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. శ్రీమతి అనురాధకి హార్దిక శుభాకాంక్షలు తెలిపారు.

## పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలు చేసే వారికి ఫ్రూట్స్ పంపిణి: కోటంరెడ్డి



పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాసం పూర్తి అయిన తర్వాత వారికి ఫ్రూట్, జూస్స అందజేయడం గొప్ప విషయం అని టిడిపి నెల్లూరు సిటీ ఇంచార్జ్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి అన్నారు. మైనార్టీ సెల్ నగర ప్రధాన కార్యదర్శి ఇందాదుల్లా ఆధ్వర్యంలో రంజాన్ మాసమంతా వీటిని పంపిణీ చేస్తుండటం అభినందనీయం అన్నారు. ఇంతటి మంచి కార్యక్రమం చేస్తున్న వారికి అల్లా ఆశీస్సులు ఎప్పుడూ ఉంటాయని అన్నారు. మహనీయుడైన మహ్మద్ ప్రవక్త ద్వారా దివ్య ఖురాన్ ఆవిర్భవించిన ఈ మాసంలో నెల రోజులపాటు నియమ నిష్టలతో ముస్లింలు కఠిన ఉపవాస వ్రతం ఆచరించి అల్లా కృపకు పాత్రులవుతారని అన్నారు. క్రమశిక్షణ, దాతఋత్వం, ధార్మిక చింతనల కలయికే జీవితమని రంజాన్ మాసం గొప్ప సందేశం ఇస్తోందని చెప్పారు. కఠిన ఉపవాస దీక్ష ఆచరిస్తూ, దైవ చింతనతో గడిపే ఈ మాసంలో మైనార్టీ నేత ఇందాధుల్లా తమ సంపాదనలో కొంత భాగాన్ని 30 రోజుల పాటు పేదలకు దాన ధర్మాల ద్వారా ఖర్చు చేస్తున్నారు అని కొనియాడారు. మనిషిలోని చెడు భావాల్ని, అధర్మాన్ని, ద్వేషాన్ని రూపుమాపుతూ మానవాళికి హితాన్ని బోధించే పండుగ రంజాన్ అని కోటంరెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో టీడీపీ మైనారిటీ జిల్లా అధ్యక్షులు మొహిద్దీన్, పసుపులేటి, మల్లికార్జున ఆకుల హనుమంతరావు, బషీర్, ఇస్మాయిల్, తదితరులు ఉన్నారు.

## ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి

crnews.tdp@gmail.com

చైతన్యరథం
https://www.telugudesam.org/



ప్రభుత్వం చెల్లించాల్సిన అప్పులను ఖాతాల్లో చూపించక పోవడం నేరమని కాగ్ పేర్కొంది. అవి ఏ ఖాతాల్లోకి పోతున్నాయో క్లారిటీ లేదని, నిధులను దారి మళ్లిస్తున్నారని తాము గతంలో చెబితే విమర్శించారు.

– పయ్యావుల కేశవ్, ఎమ్మెల్యే

# అరాచక పాలన అంతానికి నాంది



ఈ విజయం ద్వారా సీఎం జగన్ మోహన్ రెడ్డి అన్ని వర్గాల ప్రజలతో పాటు సొంత ఎమ్మెల్యేల లో కూడా వ్యతిరేకతను సంపాదించుకున్నారని స్పష్టంగా తెలుస్తుందని. పట్టభద్ర ఎన్నికలలో అన్ని స్థానాలను తెలుగుదేశం పార్టీ కైవసం చేసుకోవటం తో పాటు పంచుమర్తి అనురాధ విజయం రాబోవు సార్వత్రిక ఎన్నికల్లో టిడిపికి స్పష్టమైన మెజారిటీ తీసుకువచ్చి నారా చంద్రబాబు నాయుడు, నారాలోకేష్ ఆధ్వర్యంలో టిడిపి పార్టీ అధికారాన్ని చేపడుతుందని తద్వారా జగన్ మోహన్ రెడ్డి అరాచక పాలనను అంతం చేయడంలో విజయం సాధిస్తామని తెలుగు దేశం పార్టీ రాష్ట్ర సెక్రటరీ గడ్డం రామకృష్ణారెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కోవెలకుంట్ల మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీ గడ్డం నాగేశ్వర్ రెడ్డి, లింగాల నాయుడు, రేవనూరు ఏవి సుబ్బారెడ్డి, గుంజలపాడు సుబ్బారెడ్డి, సాహెబ్, మాధవ, షమీన్ భాష, దండు మబ్బులు మొదలగు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి సునామి వస్తోంది..



ఎపిలో ప్రస్తుతం జరిగిన ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ గాలి వీచిందని 2024 ఎన్నికల్లో టిడిపి సునామీ రాబోతోందని నంద్యాల మున్సిపల్ కౌన్సిలర్లు పిచ్చుక నాగార్జున, మాబు వలి పేర్కొన్నారు..ఎం ఎల్ ఏ కోటా ఎం ఎల్ సి ఎన్నికల్లో టిడిపి అభ్యర్థి పంచుమర్తి అనురాధ అఖండ విజయం సాధించిన నేపథ్యంలో టిడిపి కౌన్సిలర్లు విలేకరుల సమావేశం నిర్వహించారు..ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అన్ని వర్గాల ప్రజలు అనేక రకాలుగా ఇబ్బంది పడుతున్నారన్నారు. విసిగి వేసారిన జనం తిరుగుబాటు బావుటా ఎగురవేశారు అన్నారు..రాబోయే ఎన్నికల్లో ఈ తిరుగుబాటు సునామీ లా మారి అందులో వైసిపి కొట్టుకుపో తుందని అన్నారు..అనూహ్య రీతిలో అఖండ విజయం సాధించిన అనురాధ ను ఈ సందర్భంగా వారు అభినందించారు.

# కర్నూలులో ఎన్టీఆర్ విగ్రహానికి క్షీరాభిషేకం



ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ తరపున నామినేషన్ వేసిన పంచమర్తి అనురాధ 23 ఓట్లతో ఎమ్మెల్సీని కైవసం చేసుకున్న సందర్భంగా ఈ రోజు కర్నూలు పార్లమెంట్ బిసి సెల్ అధ్యక్షులు సత్రం రామక్రిష్ణుడు ఆధ్వర్యంలో కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయం ఆవరణ యందు వ్యవస్థాపకులు కీ.శే.,శ్రీ నందమూరి తారక రామా రావు విగ్రహానికి పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కోడుమూరు నియోజకవర్గం ఇంచార్జి ఆకేపోగు ప్రభాకర్, శ్రీయుతులు నంద్యాల నాగేంద్ర, సోమిశెట్టి నవీన్, ఎ.వై.ఎన్.బాబు రాజ్, యస్.అబ్బాస్, పి.హనుమంతరావు చౌదరి, జెంస్, బాబురావు, ప్రసాద్, పి.మారెన్న, బాల వెంకటేశ్వర రెడ్డి, . డి.వి.చంద్ర మొదలగు వారితో పాటు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పెనుకొండలో లోకేష్ యువగళం ఏర్పాట్లపై సమావేశం



పెనుకొండ నియోజకవర్గం, పెనుకొండ మండలం, గుట్టురు గ్రామములో నారా లోకేష్ యువగళం పాదయాత్రకు సంబంధించిన స్థలాన్ని, చదును చేసే పనులను శ్రీ సత్యసాయి జిల్లా టిడిపి అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే, పెనుకొండ నియోజకవర్గ ఇంచార్జీ బి కే పార్థసారథి, మాజీ సర్పంచ్ సుబ్బరాయుడు, నాగప్ప, మండల ఉపాధ్యక్షులు నాగరాజు, మండల బి సి సెల్ అధ్యక్షుడు ఆదిశేషు, సిద్దప్ప, రాజేష్ తదితరులు పరిశీలించారు. నారా లోకేష్ యువగళం పాదయాత్ర విజయవంతం చేయాలని తెలుగుదేశం పార్టీ నాయకులను, కార్యకర్తలను కోరారు.

# అనురాధ గెలుపుతో కార్యకర్తల్లో ఆనందోత్సాహాలు



ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీ అనురాధ 23 ఓట్లతో గెలిచినందుకు గాను హిందూపురం రూరల్ మండలం కన్వీనర్ అశ్వర్థ నారాయణ రెడ్డి సదరి విజయకేతనం పార్టీ కార్యకర్తల్లో ఆనందోత్సవాలు జరుపుకొనుటకై మిట్ట మీద పలి గేట్ యందు గల ఎన్టీఆర్ విగ్రహం నకు మరియు తూముకుంట చెక్ పోస్ట్ నందుగల ఎన్టీఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి స్వీట్లు పంచి పటాకులు కాల్చడం జరిగినది ఈ కార్యక్రమంలో కన్వీనర్ అశ్వర్థ నారాయణ రెడ్డి హెచ్ ఎం రాము బేవనల్లి ఆనంద్ పూలకుంట రామకృష్ణ రెడ్డి ప్రదీప్ కుమార్ చిన్న వీరప్ప కేఎల్ ఆదినారాయణ.ఎక్స్.జెడ్పీటీసీ శ్రీరాములు హనుమంత రాయుడు గోపాల్ రెడ్డి టీజీ నాగరాజ్ నారాయణరెడ్డి నక్కలపల్లి అంజన్ రెడ్డి బాలంపల్లి సత్యనారాయణ రెడ్డి జయరాం తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి
crnews.tdp@gmail.com



## నారాయణ మండలంలో గెలుపు సంబరాలు

2023 వ సంవత్సరం 23వ తేదీ 23 మంది ఎమ్మెల్యేల సహకారంతో ఎమ్మెల్సీగా ఘన విజయం సాధించినటువంటి పంచమర్తి అనురాధ అఖండ విజయాన్ని పురస్కరించుకొని నారాయణ మండలం యూనిట్1 పాలమంగళం దక్షిణం పాలమంగళం ఉత్తరం తుంబూరు నైనారు కండ్రిగ నాలుగు పంచాయతీల తెలుగుదేశం పార్టీ నాయకులు స్వీట్లు పంచుకొని గెలుపు సంబరాలు నిర్వహించారు. మోహన్ రాజు,మండల ఉపాధ్యక్షులు బాలసుబ్రమణ్యం మండల రైతు కార్యదర్శి కోదండపాణి, అధ్యక్షులు బి. యం నరేష్ ఆధ్వర్యంలో జరుపుకున్నారు.



## గెలుపు సంబరాలు..

ఎమ్మెల్సీ పంచమర్తి అనురాధ ఘనవిజయం పురస్కరించుకుని కేక్ కట్ చేసిన డాక్టర్ పత్తి హిమబిందు. చరిత్రలో మిగిలిపోయేలాగా ఎమ్మెల్సీ గా ఎన్నికైన శ్రీమతి పంచపర్తి అనురాధ ఘన విజయం పురస్కరించుకొని టీడీపీ పోలీట్ బ్యూరో సభ్యురాలు, తెలుగు రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు అనిత వంగలపూడి పుట్టినరోజు పురస్కరించుకొని టీడీపీ అనంతపురం జిల్లా పార్లమెంట్ డాక్టర్స్ సెల్ అధ్యక్షురాలు డాక్టర్ పత్తి హిమబిందు వారి కార్యాలయంలో, సీనియర్ నాయకులు, కార్యకర్తల మధ్య కేక్ కట్ చేశారు.



## వెల్లంపల్లి శ్రీనివాస్ నోరు అదుపులో పెట్టుకో

**- టిడిపి రాష్ట్ర కార్యదర్శి పెందుర్తి శ్రీనివాస్**

క్రాస్ ఓటింగ్‌కు పాల్పడినవారిని గుర్తించామని, పార్టీలో దర్భింది కఠిన చర్యలు తీసుకుంటామంటూ ఎమ్మెల్యే వెల్లంపల్లి నోటి దురుసు వ్యాఖ్యలను ఖండిస్తున్నామని టిడిపి నాయకులు అన్నారు. బడుగువర్గాల నుండి రాజకీయాల్లోకి వచ్చి టిడిపి వేదికగా విజయవాడ నగరానికి మేయర్‌గా నగర అభివృద్ధికి పాటు పడిన పంచుమర్తి అనురాధ గెలుపు జీర్ణించుకోలేక పోతున్న వెల్లంపల్లి మీ పార్టీ నుండి టీడీపీకి ఓటేశారు అంటేనే భయంలేదని తెగించి ఈ రాష్ట్ర భవిష్యత్ కోసం ముందడుగు వేశారని అర్థం అవుతుందని అన్నారు.

రాష్ట్రీయం

చైతన్యరథం

https://www.telugudesam.org/



పవిత్ర రంజాన్ మాసం ఆరంభం సందర్భంగా శుభాకాంక్షలు. భక్తి శ్రద్ధలతో చేపట్టిన ఉపవాస దీక్షలు, ప్రార్థనలు, దాన, ధార్మిక కార్యక్రమాలు విజయవంతం కావాలని ఆకాంక్షిస్తున్నాను.

– నారా లోకేష్, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి

# జగన్ అసమర్థతతోనే రూ.2 వేల కోట్ల ప్రజాధనం వృధా

## నిమ్మల రామనాయుడు



పోలవరం ప్రాజెక్టులో 15 నెలల పనుల జాప్యం వల్ల, 2020 ఆగస్టు, అక్టోబర్ మధ్య వచ్చిన వరదల వలన డయాఫ్రం వాల్ దెబ్బతిన్నదని నీతి ఆయోగ్ నియమించిన హైదరాబాద్ ఐఐటీ నిపుణుల బృందం స్పష్టం చేసింది. నీతి ఆయోగ్ నియమించిన ఐఐటీ హైదరాబాద్ నవంబర్ 05, 2021న ఫైనల్ అవల్యూషన్ రిపోర్ట్ నివేదికలో పేజీ-38, చాప్టర్ 04, అనాలసిస్ ఆఫ్ టైమ్ డిలేస్ ప్రకారం, అసమర్థ ప్రణాళిక, ఖాళీలను పూరించడంలో జాప్యం వల్ల డయాఫ్రం వాల్ దెబ్బతింది. పోలవరాని కి జగన్ రెడ్డి రివర్స్ టెండరింగ్ నిర్మాణ జాప్యానికి దారి తీసింది. గత కాంట్రాక్టర్ నే కొనసాగించి ఉంటే 2020 లోపే పోలవరం పూర్తి అయి ఉండేదని శాసన సభాపక్ష ఉపనేత నిమ్మల రామానాయు డు అన్నారు. పనులు ముమ్మరంగా సాగి స్తున్న గుత్తుదారుని మార్చవద్దని ఆనాడే చెప్పినా మీరు వినకపోవడం వలనే అనర్థం జరిగిందని జులై 22, 2022న పీపీఏ సీఎస్ కు లేఖ రాశారు. అసెంబ్లీలో అంబటీ రాంబాబు అబద్దాలతోనే సరిపు చ్చారు. తన తప్పును గత ప్రభుత్వంపై నెట్టి చేతులు దులుపుకునే ప్రయత్నంలో ఉన్నారు. 5 ఏళ్లల్లో టీడీపీ 71 శాతం పూర్తి చేస్తే 4 ఏళ్లల్లో జగన్ 7 శాతమే పనులు పూర్తి చేశారు. జగన్ రెడ్డి అసమర్థతతోనే నేడు డయాఫ్రం వాల్ మరమ్మత్తులకు రూ.2,000 కోట్ల వరకు ప్రజాధనం ఖర్చు అవుతుంది. సమయం ఉన్నా ఎగువ, దిగువ కాఫర్ డ్యాంల నిర్మాణం పూర్తి చేయకపోవడం వల్లే పోలవరం ప్రాజెక్టులో ఇంత తీవ్ర సమస్య ఏర్పడింది. పోలవరం ప్రాజెక్టులో స్పిల్ వే, స్పిల్ ఛానల్, ఎగువ, దిగువ కాఫర్ డ్యాం నిర్మాణాలు సమాంతరంగా చేయాలని టీడీపీ లక్ష్యంగా పెట్టుకొని పనులు ముమ్మరం చేసింది. ఏ ప్రభుత్వమైనా పోలవరంలో పనులు చేయాలన్నా అందుకు పోలవరం ప్రాజెక్టు అథారిటీ, డ్యాం డిజైన్ రివ్యూ కమిటీలు ఆమోదం తప్పని సరి. 2020 వరదల్లో పోలవరంలో విధ్వంసం జరిగిందని జగన్ 2022 మార్చి 22న అసెంబ్లీలో చెప్పారు. అప్పటి వరకు నిర్వహించిన సమావేశంలో ఎందుకు దాచిపెట్టారు? పోలవరం పూర్తి అయ్యి ఉత్తరాంధ్ర, రాయలసీమలు సస్యశ్యామలం అవ్వటం జగన్ కు ఇష్టం లేదు. అన్ని ప్రాంతాల్లో నీరు సమృద్ధిగా పారితే ప్రజల దగ్గర నిధులు ఉంటాయి. అప్పుడు జగన్ రెడ్డి ఆడే బూటకపు సంక్షేమ నాటకం, ప్రాంతాల మధ్య చిచ్చు వంటివి భయటపడతాయన్న భయంతోనే పోలవరాన్ని కావాలని అటకెక్కించారు. అందుకే పోలవరం పూర్తికి జగన్ అడుగు ముందుకు వేయడంలేదు.

# డబ్బుతో ఓట్లు కొనాలని చూస్తున్న జగన్: కొమ్మాలపాటి శ్రీధర్ ధ్వజం



నాసిరకపు బ్రాండ్ల ద్వారా, అక్రమ మద్యం వ్యాపారంలో సంపాదించిన లక్షలాది కోట్ల రూపాయలతో వచ్చే ఎన్నికల్లో జగన్‌మోహన్‌రెడ్డి ఓట్లు కొనాలని చూస్తున్నారని మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్ ధ్వజమెత్తారు. గురువారం సాయంత్రం క్రోసూరులోని షాదీఖానాలో జరిగిన మండల తెలుగుదేశం పార్టీ సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశానికి వందలాదిగా కార్యకర్తలు హాజరయ్యారు. మండల టీడీపీ అధ్యక్షుడు గుడిపాడు బాషా సమావేశానికి అధ్యక్షత వహించారు. కొమ్మాలపాటి శ్రీధర్ మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల వారిని, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల వారిని మోసంచేసి మభ్య పెట్టి మీ కోసమే రోడ్లపైనే తిరుగుతున్నానని, మీ కష్టాలను నెరవేరుస్తానని ప్రలోభ పెట్టి జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చారని విమర్శించారు. గత నాలుగు సంవత్సరాల కాలంలో పరిపాలనను గమనిస్తున్న ప్రజలు జగన్‌మోహన్‌రెడ్డి విశ్వరూపాన్ని చూశారని, కుళ్ళు, కుతంత్రపు పాలనను భరించ లేకపోతున్నారన్నారు. పాలిటెక్నిక్ కళాశాల కడతామంటే ఆ రోజు స్థలానికి ఎన్‌వోసీ ఇవ్వలేదని, అదే భూమిని స్వాధీనం చేసుకొని ప్రభుత్వానికి అమ్మి వైసీపీ నాయకులు లక్షలు గడించారని ఆయన విమర్శించారు. క్రోసూరులో త్వరలో నియోజకవర్గ కార్యాలయాన్ని ప్రారంభించనున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా ఎన్‌టీఆర్ చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. మొన్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో గట్టిగా బుద్ధి చెప్పిన విద్యావంతులు, ఈ రోజు శాసనసభ్యుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి అనురాధను గెలిపించి మరోసారి షాక్ ఇచ్చారన్నారు.

# ఏపీలో ఆర్థిక విస్ఫోటం.. కాగ్ చెప్పింది నిజం: పయ్యావుల కేశవ్



ఏపీ అసెంబ్లీ చివరి రోజున.. టీడీపీ సభ్యుల సస్పెన్షన్ తర్వాత కాగ్ నివేదిక సభలో పెట్టారని పీఏసీ ఛైర్మన్ పయ్యావుల కేశవ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ రూ. 1,18,393 నిధులను అసెంబ్లీ అకౌంట్లల్లో కూడా పెట్టలేదని కాగ్ చెప్పిందన్నారు. తప్పకుండా చెల్లించాల్సిన బకాయిలను పద్దుల్లో చూపలేదని, ఫైనాన్స్ కమిషన్ గ్రాంట్ రూ. 480 కోట్లను దారి మళ్లించిందని, పాత అప్పులను తీర్చడానికి కొత్త అప్పులు చేసిందని కాగ్ పేర్కొందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలు చేసిన అప్పులను అకౌంట్లల్లో చూపలేదని, ప్రభుత్వం చెల్లించాల్సిన అప్పులను ఖాతాల్లో చూపించకపోవడం నేరమని కాగ్ పేర్కొందన్నారు. అవి ఏ ఖాతాల్లోకి పోతున్నాయో క్లారిటీ లేదని, నిధులను దారి మళ్లిస్తున్నారని తాము గతంలో చెబితే విమర్శించారని.. ఇప్పుడు కాగ్ అదే విషయం చెప్పిందని.. ఏపీలో ఆర్థిక విస్ఫోటం.. ఇదే విషయం కాగ్ చెప్పిందని పయ్యావుల వ్యాఖ్యానించారు. ఎఫ్ఆర్బీఎంను ఉల్లంఘించిందని, ప్రభుత్వ సంస్థల రుణాలను కూడా చెల్లించాల్సి ఉంటే ప్రభుత్వ ఖాతాల్లో చూపాల్సిందేనని, ప్రభుత్వ గ్యారంటీలను.. అప్పులను దాచారని కాగ్ తన నివేదికలో పేర్కొందని పయ్యావుల కేశవ్ అన్నారు.

# దుర్మార్గపు పాలనకు అంతిమ ఘడియలు: జీవీ ఆంజనేయులు



రాష్ట్రంలో వైసీపీ నియంత పాలనకు చరమగీతం పాడాలని, దుర్మార్గపు, దోపిడీ పాలనకు రోజులు దగ్గరప డ్డాయని, వైసీపీ నేతలే వారి అధినేత సీఎం జగన్‌మోహన్‌రెడ్డిని ఛీకొట్టే పరిస్థితి ఏర్పడిందని పల్నాడు జిల్లా టీడీపీ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. పట్టణంలో ని 9వ వార్డులోని లాయర్‌స్ట్రీట్‌లో నిర్వ హించిన 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమంలో ఆయన ఇంటింటికి తిరిగి ప్రభుత్వ వ్యతిరేక పాలనపై కరపత్రాలను పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జీసీ మహిళ పంచుమర్తి అనురాధ గెలుపు ఒక చరిత్ర అని, పట్టభద్రుల ఎన్నికల్లో రాయలసీమ నుంచే వైసీపీ పతనం ప్రారంభమైందని, విద్యావంతులు, మేధావులు టీడీపీకి 9.50 లక్షల మంది ఓటు వేసి టీడీపీ ఎమ్మెల్సీలను గెలిపించారన్నారు. ఎమ్మెల్యే ల కోటా ఎమ్మెల్సీ ఎన్నికల్లో పంచుమర్తి అనురాధ గెలిచి చరిత్ర సృష్టించారన్నారు. 108 నియోజకవర్గాల్లో ఇప్పటికే ప్రజలు వైసీపీని వ్యతిరేకించి టీడీపీని ఆదరిస్తు న్నారన్నారు. వైనాట్ 175 అంటూ విర్రవీగుతున్న సీఎం జగన్ రెడ్డికి ప్రజలు తగిన బుద్ధి చెబుతున్నారని అన్నారు. ఈ సందర్భంగా పంచుమర్తి అనురాధకు హార్థిక శుభాకాంక్షలు తెలియజేశారు. పట్టభద్రుల ఎన్నికల్లో టీడీపీ ఎమ్మెల్సీ అభ్యర్థులకు ఓట్లు వేసి గెలిపించిన ప్రతిఒక్కరికి అభినందనలు తెలిపారు.

# శాపాలుగా వెంటాడుతున్న జగన్ పాపాలు



ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి చేసిన పాపాలు శాపాలుగా వెంటాడు తున్నాయని నియోజకవర్గ ఇనచార్జ్ డాక్టర్ చదలవాడ అరవిందబాబు ఎద్దేవా చేశారు. ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నిక ల్లో టీడీపీ అభ్యర్థి పంచుమర్తి అనురాధ ఘన విజ యం సాధించిన నేపథ్యంలో నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో నాయకులు, కార్యకర్తలు డాక్టర్ అరవిందబాబు సమక్షంలో సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ అరవిందబాబు మాట్లాడు తూ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో మూడు స్థానాల్లోను టీడీపీ అభ్య ర్థులను గెలిపించి జగనరెడ్డి అరాచకానికి పట్టభద్రులు చరమగీతం పాడారన్నారు. ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి అనురాధ విజయం రాబోయే 2024 సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయ దుందుబి మోగిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# సంపాదకీయం



## జగన్ జమానాలో అన్నీ ప్రాంతాలకు అన్యాయమే

ఉత్తరాంధ్ర ప్రజలు తాగు, సాగునీరు లేక అల్లాడుతుంటే సీఎం జగన్ బినామీ కంపెనీ షిరిడీసాయికి, అదానీకి నీటి కేటాయింపులు ఎలా చేస్తారు? గిరిజన పల్లెలను, మెట్టప్రాంత ప్రజలను విస్మరించి అస్మదీయులకు నీటి కేటాయింపులు చేయడం అధికార దుర్వినియోగానికి పాల్పడటమే అవుతోంది. ఓ వైపు డిస్కంలు 20 ఏళ్లకు సరిపడా ప్రక్క రాష్ట్రాలకు సైతం అమ్ముకునేంత మిగులు విద్యుత్ ఉందని చెబుతుంటే రైతులను బలిపెట్టే అదనపు విద్యుత్ ఉత్పత్తి ప్రాజెక్టులు చేపట్టాల్సిన అవసరం ఏమిటి? ఉత్తరాంధ్ర ప్రజలు తాగు, సాగు నీరు లేక అల్లాడుతుంటే జగన్ గిరిజన పల్లెలను, మెట్టప్రాంత ప్రజలను బలిపెడుతూ పంప్డ్ స్టోరేజీ విద్యుత్ ఉత్పత్తి సంస్థలైన అదానీ, షిరిడీసాయికి నీటిని కేటాయించడం దేనికి నిదర్శనం? జగన్ ప్రభుత్వం కమీషన్ల కోసం ఇప్పటికే అవసరం లేకున్నా బహిరంగ మార్కెట్ లో రూ.12 వేల కోట్లకు విద్యుత్ కొనుగోలు చేసారు. విద్యుత్ ఛార్జీలు, అప్పులు కలిపి రాష్ట్ర ప్రజలపై రూ.57 వేల కోట్ల విద్యుత్ భారాలు మోపారు. అది చాలదన్నట్లు నేడు ఉత్తరాంధ్ర అన్నదాతలపై పగబట్టి వారి ఆయకట్టును బీడుపెట్టే కుట్ర చేస్తున్నారు. స్మార్ట్ మీటర్లతో రైతుల మెడకు ఉరితాళ్లు బిగిస్తూ విద్యుత్ వ్యవస్థను సర్వనాశనం చేశారు. పంప్డ్ స్టోరేజీ హైడల్ పవర్ కోసం తాండవ, రైవాడ జలాశయాల నుంచి అదానీ గ్రీన్ ఎనర్జీకి 0.393 టిఎంసీలు, షిరిడీసాయికి 0.533 టిఎంసీల నీటిని కేటాయించడం దుర్మార్గంగా చెప్పుకోవాలి. దీంతో ఉత్తరాంధ్రలో దాదాపు 70వేల ఎకరాలు రానున్న రోజుల్లో బీడు భూములుగా మారనున్నాయి. జగన్ ఆదేశాలను గుడ్డిగా అమలు చేసేలా జలవనరుల శాఖ జీవో విడుదల చేయడం శోచనీయమని చెప్పాలి. ఇప్పటికే ఉత్తరాంధ్ర సాగునీటి ప్రాజెక్టులను పడుకోబెట్టి అక్కడి రైతాంగం పొట్టగొడుతున్న జగన్ ఉన్న ఆ కొద్దిపాటి సాగునీటిని కూడా తన అస్మదీయులకు దోచిపెట్టాలని చూస్తున్నాడు. వైసీపీ ప్రభుత్వం ఈ నాలుగేళ్లలో ఉత్తరాంధ్రకు ఒరగబెట్టింది ఏమిటి? ఉత్తరాంధ్ర సాగునీటి ప్రాజెక్టులకు టీడిపి ప్రభుత్వం ఐదేళ్లలో రూ.1754 కోట్లు ఖర్చు చేస్తే జగన్ రూ.488 కోట్లు మాత్రమే ఖర్చు చేశాడు. ఇప్పటికే ఉత్తరాంధ్ర అన్నదాతలు తగినంత సాగునీరు లేక పంటలు ఎండబెట్టుకుంటున్నారు. ఇప్పడు అదానీ, షిరిడీసాయిలకు నీళ్లు ఇస్తే తాగు నీటికి కూడా కటకటలాడాల్సి వస్తుందనడంలో ఎటువంటి సందేహం లేదు. పేదలకు వైద్యం అందిస్తున్న మంగళగిరి ఎయిమ్స్ కు నీరివ్వకుండా తన అమానుషత్వాన్ని చాటుకున్న జగన్ అదానీ, షిరిడీసాయిలకు మాత్రం నీరవ్వడం అనేక అనుమానాలకు తావిస్తోంది. జగన్ జమానాలు ఉత్తరాన ఉత్తరాంధ్రకే కాదు రాయలసీమ కోస్తా ప్రాంతాలు కూడా ఒరిగిందేమీ లేదు. రాయలసీమను అలా చేస్తాను ఇలా చేస్తాను తప్ప ఒరగ బెట్టింది ఏమీ లేదు. విభజించు పాలించు విధానాన్ని పాటిస్తూ జగన్ మూడు ప్రాంతాల మధ్య ప్రాంతీయ ద్వేషాలు రెచ్చగొట్టడం వాటి అభివృద్ధికి చేసింది శూన్యమనే చెప్పాలి. ఇలా విభజించి పాలిస్తే అభివృద్ధి గురించి ఎవరు నరేందర్ అన్నది జగన్ ధీమా కావచ్చు.

## అవినీతి ఐకాన్ జగన్

- ధూళిపాళ్ల నరేంద్రకుమార్



"దేశంలో అవినీతి ఐకాన్ జగన్మోహన్ రెడ్డే. అలాంటి వ్యక్తి అవినీతి గురించి మాట్లాడుతుంటే జనం నవ్వు కుంటున్నారు. తన అవినీతి బురదను ఇతరులపై జల్లేందుకు జగన్ చేసిన ప్రయత్న మే నేటి సభాపర్వం. దేశంలో స్మార్ట్ అవినీతికి అవార్డ్ ఇస్తే, అది తొలుతదక్కేది జగన్ కే. దేశంలో అవినీతి బ్రాండ్ అంబాసిడర్ ఎవరంటే జగన్ పేరేచెబుతారు. మిగతారాష్ట్రాలు జగన్ ని ఆదర్శంగా తీసుకొని అవినీతిలో కూరుకుపోతున్నాయని మాజీఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ అరోపించారు. తెలుగుదేశం అంటే అభివృద్ధి.. జగన్ అంటే అవినీతి అని తెలుగుప్రజలకు బాగాతెలుసు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీఎన్నికల ఫలితాలు,. ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికలఫలితాలతో జగన్ మైండ్ బ్లాక్ అయిపోయింది. అందుకే పిచ్చిపిచ్చిగా మాట్లాడుతున్నాడు. ముత్యాలముగ్గు సినిమా లో రావుగోపాలరావు మాట్లాడినదానికి భజనచేసినట్టుగా, అసెంబ్లీలో జగన్ చెప్పిందానికి గుడివాడ అమర్నాథ్ భజనచేశాడు. ప్రజల్లో తనపై, తనప్రభుత్వంపై ఉన్న తీవ్రమైనవ్యతిరేకతను పక్కదారి పట్టించడానికే జగన్ నేడుసభలోచెప్పిన పచ్చిఅబద్ధాలు. జగన్ అధికారంలోకి వచ్చి 4ఏళ్లు అయ్యింది. నిన్నా..మొన్నో అధికారంలోకి వచ్చినట్లు నేడు సభలో 70ఎమ్.ఎమ్ ప్రజంటేషన్ ఇచ్చాడు. 4ఏళ్లనుంచి ప్రజంటేషన్లతోనే జగన్ సరిపెడుతు న్నాడుతప్ప.. పెర్ ఫార్మెన్స్ చూపడంలేదు. ప్రతిపక్షనేతగా ఉన్నప్పుడు జగన్ చంద్రబాబు అవినీతిపై పెద్దపుస్తకం వేశాడు. దానిలో నాకు కూడా 2పేజీలు కేటాయించాడు. ప్రతిపక్షంలో ఉండి పుస్తకంవేసి. టీడీపీపై బురదజల్లి అధికారంలోకివచ్చిన జగన్, ఈ 4ఏళ్లల్లో ఒక్కటంటే ఒక్కటి ని రూపించలేక చేతులెత్తేశాడు. సాక్షాత్తూ రాజధానిలో భూములు కొన్నానని నాపై దుష్ప్రచారం చేశాడు. జగన్ అనుచరుడు ఆళ్ల రామకృష్ణారెడ్డి కుట్రల్నికూడా మేం బయటపెట్టాం. రాజధాని నిర్మాణంలో, హైకోర్ట్ నిర్మాణంలో అవినీతి జరిగింది అన్న జగన్ ఆరోపణలు పాతవే.. జగన్ ఎందుకూ పనికిరాడని సొంతపార్టీ ఎమ్మెల్యేలే తేల్చారు. సజ్జల గ్రాడ్యుయేట్స్ ని ఒకవర్గం అంటున్నాడు. వాళ్లుకొడితేనే సజ్జలకు, జగన్ కు దిమ్మతిరిగింది. మరి ప్రజలుమొత్తం కలిసికొడితే, పాతాళంలోకి వెళ్తారు. వైసీపీఎమ్మెల్యేలు ప్రజలవిశ్వాసం కోల్పోయారు. వారి విశ్వాసం జగన్ కోల్పోయారు. చంద్రబాబు గారు ఎమ్మెల్యేకోటా ఎమ్మెల్సీ ఎన్నికల్లో మరోఇద్దరిని బరిలో దింపి, వైసీపీఎమ్మెల్యేలకు టిక్కెట్లు ఇస్తానని చెబితే, వారుకూడా గెలిచేవారని ప్రజలే అనుకుంటున్నారు . వైసీపీఎమ్మెల్యేలు తనపై విశ్వసనీయత కోల్పోయారని అర్థమయ్యే జగన్, నేడు అసెంబ్లీలో కొత్తకథలు చెప్పాడు. అధికారంలోకి వచ్చినప్పటినుంచీ జగన్ అన్నింటిలో అవినీతి అంటున్నా డుకానీ, దేన్ని అవగింజంతకూడా నిరూపించలేకపోయాడు. అధికారంలో ఉండి, ప్రభుత్వ వ్య వస్థలను చేతిలోఉంచుకొని, విచారించి నిజాలు నిగ్గుతేల్చకుండా, చంద్రబాబుగారి విశ్వసనీ యతను దెబ్బతీసే ఇలాంటి సన్నాసిపనులు ఎన్నాళ్లుచేస్తారు? చంద్రబాబు అంటే ఏమిటో తెలు గు ప్రజలకు బాగాతెలుసు. జగన్ విధానాల్ని ప్రజాస్వామ్యవాదులు, ప్రజలు తీవ్రంగా ఖండించాలి. వైసీపీని, జగన్ ని బంగాళాఖాతంలో కలిపితేనే రాష్ట్రానికి, ప్రజలకు మంచి జరుగుతుంది." అని నరేంద్రకుమార్ తెలిపారు. విలేకరులు అడిగినప్రశ్నకు సమాధానంగా ధూళిపాళ్ల మాట్లాడుతూ, "దేశంలోని డబ్బంతా తన వద్ద పెట్టుకున్న జగన్మోహన్ రెడ్డిని, టీడీపీడబ్బుతో ఏమైనా చేయగలద. కేవలం జగన్ అతని పార్టీఅలా చెప్పడం డైవర్షన్ టాక్ టిక్స్. వాళ్ల ఎమ్మెల్యేలని వాళ్లే లాగిబయుటకు తన్నారు. రేపు మేం టిక్కెట్లు ఇస్తామో లేదో చూద్దాం.

## అబద్ధాలకు వేదికగా అసెంబ్లీ

- బోండా ఉమామహేశ్వరరావు



"అసెంబ్లీలో ప్రజా సమస్యలపై మాట్లాడాలి.. లేకుంటే ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ పై మాట్లా డాలి. అది కాకుండా అధికారపార్టీ అసెంబ్లీని అవాస్తవాలు, అబద్ధాలకు వేదికగా మార్చారు. జగన్, అతని మంత్రివర్గం తెలుగుదేశంపార్టీపై బురదజల్లడానికి. చంద్రబాబుకి అవినీతి మరక లు అంటించడానికే తాపత్రయపడుతోంది తప్ప... ప్రజలు,రాష్ట్రసమస్యల్ని పట్టించుకోవడం లేదు. మొన్నటివరకు స్కిల్ డెవలప్ మెంట్ ప్రాజెక్ట్‌లో అవినీతి అని రభసచేశారు. నిరూపించ మని టీడీపీసవాల్ విసిరితే ఏంచేయాలో అర్థంకాక తోకముడిచారు. రూ.371కోట్ల స్కామ్ అన్నారు.. ఆ డబ్బులు ఎక్కడినుంచి ఏ టీడీపీనేతల ఖాతాల్లోకి వచ్చాయో చెప్పమంటే తేలుకుట్టి న దొంగల్లా మిన్నకుండిపోయారు. ఈరోజు అసెంబ్లీలో మంత్రి అమర్నాథ్, ముఖ్యమంత్రి జగన్ మరోకొత్త అబద్ధం చుట్టూకట్టుకథలు అల్లుతున్నారని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు బోండా ఉమామహేశ్వర రావు ఆరోపించారు. మేం అధికారంలో ఉన్నప్పుడు 6లక్షలకోట్ల అవినీతి అన్నజగన్... తాను అధికారంలోకి వచ్చాక 6 వెంట్రుకలుకూడా పీకలేకపోయాడు. శ్రీనివాస్ ఇంట్లో జరిగిన ఇన్ కంటాక్స్ దాడుల్లో మొత్తం రూ.11లక్షలు దొరికితే, జగన్ అతని అవినీతిమీడియా, అతనికి బాకాఊదే బ్లూమీడియా రూ.2వేలకోట్లని ప్రచారంచేసింది. ముగిసిపోయినదాన్ని మరలా నేడు అసెంబ్లీలో జగన్ కొత్తకథగామార్చిచెప్పాడు. జగన్ బంధువు పత్రిక డెక్కన్ క్రానికల్ నిజాలు రాస్తుందా? మేం అధికారంలో ఉన్నప్పుడు, ప్రతిపక్షంలో ఉన్న జగన్ , చంద్రబాబు రూ.6లక్షలకోట్లు తినేశాడు అని గగ్గోలు పెట్టాడు. అధికారంలోకి వచ్చాక ఇన్నేళ్లలో 6వెంట్రుకలు కూడా పట్టుకోలేకపో యారు. మొత్తం అధికారుల్ని, వ్యవస్థల్ని 4ఏళ్లుగా అదేపనిలో ఉంచికూడా ఏం సాధించలేకపో యారు. నేడు షాపూర్జీ పల్లోంజి కంపెనీపై జగన్ కట్టుకథలు అల్లాడు. ఆకట్టుకథ డెక్కన్ క్రానికల్ లో వచ్చింది. ఆపత్రిక యజమాని వెంకట్రామిరెడ్డి జగన్ బంధువే. గతంలో చంద్రబాబునాయుడి పర్సనల్ కార్యదర్శి శ్రీనివాస్ పై ఐటీ రైడ్ జరిగినప్పుడు, రూ.2వేలకోట్లు సీజ్ చేసినట్టు సాక్షిలో కథనం వచ్చింది. సాక్షిపత్రికలో వచ్చింది నిజమనే అందరూ అనుకున్నారు. తరువాత ఇన్ కంటా క్స్ వారు రైడ్ లో తాము ఏంసీజ్ చేసింది వివరాలు బయటపెట్టారు. దానిలో రూ.2,63,000 లు నగదు, 12తులాల బంగారం పట్టుకున్నామని చెప్పారు. ఫిబ్రవరి 14, 2020న జగన్ బ్లూ మీడియా రూ.2లక్షల్ని రూ.2వేలకోట్లని ప్రచారంచేసింది. ఇవాళ మరలా జగన్ అతని ప్రభుత్వంలోని మూరు?లు గతంలో సాక్షిలో వచ్చినవార్తలే తీసుకొని, దానికి డెక్కన్ క్రానికల్ లో వచ్చి న వార్తల్నిజోడించి సిగ్గులేకుండా మాట్లాడుతున్నారు. డెక్కన్ క్రానికల్ లో రాసిన దానిపై మేం మీకు కుక్కకాటుకి చెప్పుతో కొట్టినట్టు సమాధానంచెప్పడానికి మేం సిద్ధమే. మేం ఏం మాట్లాడినా ఆధారాలతోనే మాట్లాడతాం. శ్రీనివాస్ పై ఇన్ కంటాక్స్ దాడి జరిగిన ప్పుడు, ఆయన వద్ద ఉన్న అన్నిడాక్యుమెంట్లు సీజ్ చేసింది. దానిలో ఆయన ఐటీ అసెస్ మెంట్స్ తాలూకా ఆర్డర్ కూడా ఉంది. ఇన్ కంటాక్స్ రిపోర్టులో చాలా స్పష్టంగా రూ.11లక్షల 67వేల 600రూపాయలు మాత్రమే దొరికాయని చెప్పారు. రూ.2వేలకోట్లు ఎక్కడినుంచి వచ్చాయో జగన్, మంత్రి అమర్నాథ్ చెప్పాలి. ఇన్ కంటాక్స్ ఆర్డర్‌లో ఇంతస్పష్టంగా వివరాలు ఉంటే, శ్రీనివాస్ పెండ్యాల ఇన్ కంటాక్స్ వారికి చూపించినదానికి, ఇన్ కంటాక్స్ వారు పట్టు కున్నదానికి మధ్య వ్యత్యాసం కేవలం రూ.3,882లు మాత్రమే. అదికూడా అప్పుడే ఇన్ కంటా క్స్ వారు కట్టించుకున్నారు.

ప్రజావాణి

చైతన్యరథం

https://www.telugudesam.org/

జగన్ ప్రభుత్వం బిసిలపై మొసలి కన్నీరు కారుస్తుంది. బిసి భవన్‌ను ఉద్దేశపూర్వకంగా పక్కన పెట్టింది. బిసిలపై జగన్‌కు చిత్తశుద్ధి లేదు. బిసిలంతా ఏకమై రాక్షస ప్రభుత్వంపై పోరాటం చేసి బిసిలను రక్షించుకోవాలి.

– కొల్లు రవీంద్ర, మాజీ మంత్రి









# అభినందనల వెల్లువ

ఎమ్మెల్సీగా ఎన్నికైన పంచుమర్తి అనురాధ తన కుటుంబ సభ్యులతో చంద్రబాబుని కలిశారు. టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు, పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు. ఇదే సందర్భంలో ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీడీపీ విజయం సాధించినందుకు పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, సీనియర్ నేతలు చంద్రబాబుని కలిసి శుభాకాంక్షలు తెలిపారు.







ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీగా తెలుగుదేశం పార్టీ తరపున పోటీ చేసి ఎన్నికైన తెదేపా బీసీ వీర వనిత పంచుమర్తి అనురాధ ని తెదేపా బీసీ విభాగం ఆధ్వర్యంలో నారా చంద్రబాబునాయుడు సమక్షంలో సన్మానించిన బీసీ విభాగం అధ్యక్షులు కొల్లు రవీంద్ర , ప్రధాన కార్యదర్శి వీరంకి గురుమూర్తి, బత్తిన దాసు,శివరాం ప్రసాద్ , తెలుగుదేశం పార్టీ బీసీ విభాగం నాయకులు, కార్యకర్తలు.



## చేనేత నాయకుల హర్షాతిరేకాలు

టీడీపీ ఎమ్మెల్సీగా పంచుమర్తి అనురాధ గెలుపుపై రాష్ట్రస్థాయిలో చేనేతవర్గం నుంచి పెద్దఎత్తున హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. చేనేతలు ఎక్కువగా ఉన్న మంగళగిరి నియోజకవర్గంలోని ఆ వర్గాల్లో పట్టరాని సంతోషం వ్యక్తమవుతోంది. గురువారం నాడు జరిగిన ఎమ్మెల్యేకోటా ఎమ్మెల్సీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి చేనేతల ఆడపడుచు శ్రీమతి పంచుమర్తి అనురాధను అభ్యర్థిగా నిలిపి, అఖండ విజయంతో గెలిపించిన తెలుగు దేశం పార్టీ అధినేత, శ్రీ నారా చంద్రబాబునాయుడిని ఉండవల్లిలోని ఆయన నివాసంలో చేనేత పద్మశాలి సంఘాలనేతలు శుక్రవారం కలిశారు. టీడీపీ ఎమ్మెల్సీగా విజయం సాధించిన శ్రీమతి పంచుమర్తి అనురాధ కూడా వారితో ఉన్నారు. చేనేత సంఘాల నేతలు, పంచుమర్తి అనురాధ చంద్రబాబు నాయుడుకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియచేశారు. ఈ సందర్భంగా వారు టీడీపీ అధినేతను ఘనంగా సత్కరించి, వారి అభిమానం చాటుకున్నారు. పంచుమర్తి అనురాధకు మంగళగిరి నియోజకవర్గంతో విడదీయరాని అనుబంధం ఉండటంతో, ఆమెవిజయాన్ని ఆ నియోజకవర్గ చేనేత సంఘాలు తమవిజయంగా భావిస్తున్నాయి. దీనితో శుక్రవారం నాడు చేనేత సంఘాల నేతలు భారీ ర్యాలీతో వందల మంది మంగళగిరి నుంచి చంద్రబాబు నివాసానికి చేరుకొని కృతజ్ఞతలు తెలిపారు.

జాతీయం

చైతన్యరథం

https://www.telugudesam.org/

అమిత్‌షాతో గవర్నర్ భేటీ అయ్యారు. ఆన్‌లైన్ రమ్మీ నిషేధ బిల్లును గురువారం రాష్ట్ర శాసనసభలో నేరవేర్చారు. ఆన్‌లైన్ రమ్మీ నిషేధ బిల్లు గురించి న్యాయనిపుణులతో చర్చిస్తారని సమాచారం.

- ఆర్‌ఎన్ రవి, గవర్నర్



# రాహుల్‌పై వేటు

## కోర్టు తీర్పుతో లోక్‌సభ నిర్ణయం



దోషిగా తేలడంతో కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీపై లోక్‌సభ వేటువేసింది. లోక్‌సభ సభ్యుడిగా ఆయనను అనర్హుడని వేటు వేశారు. ప్రధాని నరేంద్ర మోదీ ఇంటిపేరుకు సంబంధించిన పరువు నష్టం కేసులో రాహుల్ గాంధీని సూరత్ కోర్టు గురువారం దోషిగా నిర్ధారించి రెండేళ్ల జైలుశిక్ష విధించింది. పరువు నష్టం కేసులో సూరత్ కోర్టు దోషిగా నిర్ధారించి రెండేళ్ల జైలు శిక్ష విధించడంతో ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీ నాయకుడు రాహుల్ గాంధీని సభ సభ్యుడిగా అనర్హుడని శుక్రవారం అనర్హత వేటు వేసింది. మోదీ అనే ఇంటిపేరున్న వారంతా దొంగలేననే అర్థం వచ్చేలా 2019లో రాహుల్ చేసిన వ్యాఖ్యలపై సూరత్ న్యాయస్థానం గురువారం దోషిగా నిర్ధారించింది. వాయనాడ్ ఎంపీగా అతనిపై అనర్హత వేటు వేసిన మార్చి 23 నుంచి అమలులోకి వస్తుందని లోక్‌సభ సెక్రటేరియట్ తన నోటిఫికేషన్‌లో పేర్కొంది. కోర్టు అతనికి వెంటనే బెయిల్ మంజూరు చేసి, శిక్షను నెల రోజుల పాటు నిలిపివేసింది. పరువు నష్టం కేసులో కాంగ్రెస్ నేత దోషిగా తేలిన మరుసటి రోజు శుక్రవారం ప్రతిపక్ష ఎంపీలు పార్లమెంటులోని రాజ్యసభలో ప్రతిపక్ష నేత మల్లికార్జున్ ఖర్గే కార్యాలయంలో కొద్దిసేపు సమావేశమై, అపై పోస్టర్లతో రాష్ట్రపతి భవన్‌కు వెళ్లి, రాష్ట్రపతికి ఫిర్యాదు చేశారు. ఢిల్లీలో విపక్షాల నిరసనల నేపథ్యంలో విజయ్‌చౌక్ ప్రాంతంలో భద్రతను కట్టుదిట్టం చేశారు. కొంతమంది ఎంపీలను విజయ్ చౌక్ నుంచి అదుపులోకి తీసుకున్నారు. కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ శుక్రవారం ఉదయం లోక్‌సభకు వచ్చారు. ఆయనను మాట్లాడేందుకు అనుమతించాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ నేతలు వెల్‌లోకి వచ్చి నినాదాలతో హెూరెత్తించారు. ఈ దశలో తోపులాట జరిగింది. కొద్దిక్షణాల తర్వాత లోక్‌సభ వాయిదా పడింది. దేశ రాజధానిలో కాంగ్రెస్ భారీ ఆందోళనకు ప్లాన్ చేసింది. తీర్పుపై చర్చించేందుకు ఇతర పార్టీ నేతలతో పాటు రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో సమావేశం కానున్నారు.

## 14 విపక్షాల పిటిషన్‌పై 5న విచారణ : సుప్రీంకోర్టు



రాజకీయ ప్రత్యర్థులపై కేంద్ర దర్యాప్తు సంస్థలను ఏకపక్షంగా ఉపయోగించు కుంటున్నారని ఆరోపిస్తూ కాంగ్రెస్ నేతృత్వంలోని 14 ప్రతిపక్ష పార్టీలు దాఖలు చేసిన పిటిషన్‌ను ఏప్రిల్ 5న విచారణ చేస్తామని సుప్రీంకోర్టు శుక్రవారం అంగీకరించింది. డీఎంకే, ఆర్జేడీ, భారత్ రాష్ట్ర సమితి, తృణమూల్ కాంగ్రెస్ వంటి విపక్షాల తరపున సీనియర్ న్యాయవాది ఏఎం సింఘ్వీ వాదనలను పరిగణనలోకి తీసుకున్న చీఫ్ జస్టిస్ డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం ఈ పిటిషన్‌పై ఏప్రిల్ 5.విచారణ చేపట్టనున్నట్లు తెలిపింది. సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ వంటి కేంద్ర దర్యాప్తు ఏజెన్సీలు అనుసరించాల్సిన ముందస్తు, అరెస్టు తర్వాత మార్గదర్శకాలను పార్టీలు కోరుతున్నాయి. ప్రతిపక్ష నేతలపై తొంబై ఐదు శాతం కేసులున్నాయని, అరెస్టుకు ముందు మార్గదర్శకాలు, అరెస్టు తర్వాత మార్గదర్శకాలను కోరుతున్నామని సింఘ్వీ చెప్పారు. 'మేము దానిని ఏప్రిల్ 5 న జాబితా చేస్తా'మని జస్టిస్ పిఎస్ నరసింహ, జస్టిస్ జెబి పార్దివాలాతో కూడిన ధర్మాసనం తెలిపింది.

## జీఎస్‌టీ అప్పిలేట్ ట్రిబ్యునల్‌కు సుగమం

జీఎస్టీ పరిధిలోని వివాదాల పరిష్కారానికి అప్పిలేట్ ట్రిబ్యునల్ ఏర్పాటుకు మార్గం సుగమం చేసేందుకు ఆర్థిక బిల్లులో మార్పులకు లోక్‌సభ శుక్రవారం ఆమోదం తెలిపింది. ప్రస్తుతం అప్పిలేట్ ట్రిబ్యునల్ లేకపోవడంతో పన్ను చెల్లింపుదారులు హైకోర్టుల్లో రిట్ పిటిషన్లు దాఖలు చేస్తున్నారు. శుక్రవారం లోక్‌సభ ఆమోదించిన ఆర్థిక బిల్లు 2023లో ప్రతిపాదించిన సవరణల ప్రకారం, ప్రతి రాష్ట్రంలోనూ అప్పిలేట్ జీఎస్‌టీ అప్పిలేట్ బెంచ్‌లు ఏర్పాటు చేస్తారు. ఢిల్లీలో ప్రధాన బెంచ్ ఉంటుంది. ఇది స్థలానికి సంబంధించిన అప్పీళ్లను విచారిస్తుంది. వస్తు సేవల పన్ను (జీఎస్‌టీ) అమల్లోకి వచ్చి ఐదేళ్లు దాటినా ఇంకా అప్పీల్ కోర్టు ఏర్పాటు కాలేదు. ఫలితంగా జీఎస్టీ కింద అపరిష్కృతంగా ఉన్న న్యాయపరమైన అంశాలు పేరుకుపోయాయి.

అప్పిలేట్ ట్రిబ్యునల్‌ను ఏర్పాటు చేయడం వల్ల హైకోర్టులు, సుప్రీంకోర్టులపై భారం తగ్గుతుందని, అదే సమయంలో పన్ను చెల్లింపు దారులకు అవసరమైన ఉపశమనం కూడా లభిస్తుందని పరోక్ష పన్ను డైరెక్టర్ నాంగియా అండర్సన్ ఇండియాకు చెందిన తనుశ్రీ రాయ్ అన్నారు.

## ప్రమాదంలో ప్రజాస్వామ్యం : విపక్షం

## పార్లమెంట్ హౌస్ వద్ద నిరసన

న్యూఢిల్లీలోని పార్లమెంట్ హౌస్ కాంప్లెక్స్ వద్ద రాష్ట్రపతి భవన్ వైపు ప్రతిపక్షం నిరసన ప్రదర్శన నిర్వహించింది. కవాతుకు ముందు కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, ఇతర భావసారూప్యత గల ప్రతిపక్ష పార్టీల ఎంపీలతో కలిసి "డెమోక్రసీ ఇన్ డేంజర్" బ్యానర్ పట్టుకున్నారు.

'ప్రజాస్వామ్యం ప్రమాదంలో ఉందని ఆరోపిస్తూ, అదానీ సమస్యపై జేపీసీ విచారణకు డిమాండ్ చేస్తూ పలు ప్రతిపక్షాలు శుక్రవారం పార్లమెంటు నుంచి నిరసన ప్రదర్శన నిర్వహించాయి. విజయ్ చౌక్ వద్ద మీడియాను ఉద్దేశించి, కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేతో సహా పలువురు నాయకులు సూరత్ కోర్టు 2019 క్రిమినల్ పరువు నష్టం కేసులో రాహుల్ గాంధీని దోషిగా నిర్ధారించిన అంశాన్ని లేవనెత్తారు. తమ గొంతులను అణిచివేసేందుకు ప్రభుత్వం కేసులతో ప్రతిపక్షాలను లక్ష్యంగా చేసుకుంటోందని ఆరోపించారు.

## యోగీ హయాంలో పుంజుకున్న ఉత్తరప్రదేశ్: మోదీ



యోగి ఆదిత్యనాథ్ ప్రభుత్వ హయాంలో ఉత్తరప్రదేశ్ మునుపటి నిస్సహాయ స్థితి నుంచి ఆశ, ఆకాంక్షల స్థితికి ఎదుగుతోందని ప్రధాని నరేంద్ర మోదీ శుక్రవారం అన్నారు. తన పార్లమెంటరీ నియోజకవర్గమైన వారణాసిలో రూ.1,780 కోట్ల విలువైన 28 అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేసి ప్రారంభించిన మోదీ బహిరంగ సభలో ప్రసంగించారు. "ఉత్తరప్రదేశ్ నిస్సహాయత నుంచి పుంజుకుంది. ఆశ, ఆకాంక్షల వైపు పయనిస్తోంది. భద్రత, సౌకర్యాలు అందుబాటులోకి వస్తే, శ్రేయస్సు ఖాయం" అని అన్నారు. తన రెండవ సంవత్సరంలో మొదటి సంవత్సరం పూర్తి చేసుకున్న ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ కృషిని ప్రశంసించారు.

## పెన్షన్ సమస్యలపై కమిటీ : నిర్మలా సీతారామన్



ప్రభుత్వ ఉద్యోగులకు పెన్షన్‌లకు సంబంధించిన సమస్యలను పరిష్కరించడానికి, ఆర్థిక వివేకాన్ని నిర్ధారించడానికి ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఒక కమిటీని ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు. సమాచారం ప్రకారం, విదేశీ పర్యటనల కోసం క్రెడిట్ కార్డ్ చెల్లింపులను సరళీకృత రెమిటెన్సెస్ పథకం కింద క్యాప్చర్ చేయకపోవడం, అందువల్ల పన్ను వసూలు నుంచి తప్పించుకోవడం వంటి సమస్యలను ఆర్‌బిఐ పరిశీలిస్తుందని కూడా ఆమె ప్రకటించారు.

## అమృతపాల్‌కు సిక్కు సమాజం మద్దతు



కర్నాల్‌లోని గురుద్వారా కర్ సేవాలో జరిగిన సమావేశంలో సిక్కు సంఘం సభ్యులు అమృతపాల్‌పై పెట్టిన కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని, అతనితో సంబంధం ఉన్న వ్యక్తులను విడుదల చేయాలని పంజాబ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. హర్యానాకు చెందిన వందలాది మంది సిక్కు కమ్యూనిటీ సభ్యులు కర్నాల్‌లో సమావేశం నిర్వహించి వారిస్ పంజాబ్ దే నాయకుడు అమృతపాల్ సింగ్‌పై పోలీసు చర్యను తప్పుపట్టారు. అమృత్‌పాల్‌కు ఐఎస్ఐతో సంబంధాలున్నాయని, జాతీయ భద్రతకు ముప్పు తెచ్చేలా సమాంతర దళాన్ని సృష్టిస్తున్నారని భద్రతా సంస్థల వాదనలపై ఒక ప్రశ్నకు, ఒక సిక్కు నాయకుడు అమృతపాల్‌ను మంచి పనులు చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నాడు అని పేర్కొన్నారు.

టోక్యో - శుక్రవారం ఉదయం :06:45 (05:30 యుటిసి) సమయంలో జపాన్‌లోని ఇజు దీవుల్లో 4.6 తీవ్రతతో భూకంపం సంభవించింది. భూకంప కేంద్రం 29.988 ఎన్- 141.876 ఇ వద్ద 28.2 కి.మీ పరిధిలో ఉంది. నష్టం వివరాలు ఇంకా తెలియరాలేదు. ఇజు ద్వీపాలు జపాన్ ఇజు ద్వీపకల్పం నుంచి ఆదక్షిణ తూర్పున విస్తరించి ఉన్న అగ్నిపర్వత ద్వీపాల సమూహం.



# సొమ్మసిల్లుతున్న సోమాలియా

## కరువుకు పిట్టల్లా రాలిపోతున్న పిల్లలు

మొగదిషు - సోమాలియా ప్రభుత్వం విడుదల చేసిన కొత్త నివేదిక ప్రకారం, గతేడాది దేశంలో కొనసాగుతున్న కరువు కారణంగా గతంలో గుర్తించిన దానికంటే చాలా ఎక్కువ మంది పిల్లలు మరణించారు. 2017-18లో కరువులతో పోలిస్తే సోమాలియాలో తీవ్ర కరువు కారణంగా 2022లో 43,000 అదనపు మరణాలు సంభవించాయని అధ్యయనం అంచనా వేసింది. మరణించిన వారిలో సగం మంది ఐదేళ్లలోపు పిల్లలే ఉండడం విచారకరం. ఈ ఏడాది మొదటి ఆరునెలల్లో మరో 34,000 మరణాలు సంభవించవచ్చని అంచనా వేశారు. సోమాలియా ఫెడరల్ హెల్త్ మినిస్ట్రీ, యునిసెఫ్, వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్‌తో కలిసి సోమవారం విడుదల చేసిన ఈ నివేదికను లండన్ స్కూల్ ఆఫ్ హైజీన్ అండ్ ట్రాపికల్ మెడిసిన్, ఇంపీరియల్ కాలేజ్ లండన్ పరిశోధకులు సంకలనం చేశారు. వీరు జనవరి నుంచి సోమాలియా అంతటా మరణాల పునరాలోచన అంచనాలను పరిశీలించారు. వాతావరణ సంక్షోభం వల్లనే సోమాలిస్ మరణాలు సంభవిస్తున్నయని భావిస్తున్నారు. సుదూర ప్రాంతాల్లో విస్తరించి ఉన్న



జనాభా నుంచి ఖచ్చితమైన గణాంకాలను సంకలనం చేయడం కష్టం. దాదాపు మూడు మిలియన్ల మంది ప్రజలు తమ ఇళ్ల నుంచి స్థానభ్రంశం చెందారు. అత్యధిక మరణాల రేటు దక్షిణ మధ్య సోమాలియాలోని బే, బకూల్, బనాదిర్ సహా కరువు వల్ల ఎక్కువగా దెబ్బతిన్న ప్రాంతాల్లో ఉన్నట్లు భావిస్తున్నారు. "సోమాలియాలో ఈ లోతైన, దీర్ఘకాలిక ఆహార సంక్షోభం ప్రజారోగ్య ప్రభావ స్థాయి గురించి తాము ఆందోళన చెందుతున్నామని సోమాలియా ఆరోగ్య శాఖ మంత్రి చెప్పారు. జనవరి నుంచి 2023 జూన్ వరకుఅంచనా ప్ర కారం. సంక్షోభం కారణంగా రోజుకు 135 మంది కూడా చనిపోవచ్చు, ఈ కాలంలో మొత్తం మరణాలు 18,100, 34,200 మధ్య ఉండవచ్చని అంచనా. సోమాలియాలో సంక్షోభం ముగిసిపోలేదని మరియు ఇప్పటికే 2017-18 కరువు కంటే తీవ్రంగా ఉందని అంచనాలు సూచిస్తున్నాయి.

## ఎఫ్‌బీఐ బాధితుడి బెదిరింపు

న్యూయార్క్- న్యూయార్క్‌కు చెందిన అకాన్‌మ్యాన్ సంపన్న పెట్టుబడి బ్యాంకర్‌గా నటిస్తూ, ఎఫ్‌బీఐ అరెస్టు వారెంట్‌ను అందించడానికి వచ్చినప్పుడు మాన్‌హట్టన్ పై అంతస్తు నుంచి దూకుతానని బెదిరించాడు. ఇయాన్ మిచెల్ (35) 2015లో ఒక కంపెనీని నడుపుతున్నాడని నమ్మించాడు. అతడి మోసాన్ని గ్రహించి బుధవారం ఉదయం లరెస్టు వారెంట్‌తో ఎఫ్‌బీఐ అధికారులు వచ్చారు. వారిని గమనించి గబగబా పై అంతస్తుకు చేరుకుని అక్కడి నుంచి దూకేస్తానని బెదిరించాడు. సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న వీడియో మిచెల్ తన స్నేహితురాలికి చెందిన అపార్ట్‌మెంట్ కిటికీలోంచి వేలాడదీస్తున్నట్లు చూపించింది. ప్రజలు బయట నిలబడి చూస్తూ చిత్రీకరిస్తున్నారు. ఇంటర్నెట్‌లో షేర్ చేసన ఒక ఛాయాచిత్రం అతను కిటికీలో కూర్చున్నప్పుడు అతని పైభాగం తెల్లటి కర్టెన్ లేదా షీట్‌తో కప్పబడి ఉంది, అతని చుట్టూ గాజు పగిలిపోయింది. అతను నల్లటి టీ షర్ట్, నల్ల ప్యాంటు ధరించి ఉన్నాడు.

## చైనాలోని అమెరికా కంపెనీలో సోదా - ఐదుగురు అరెస్టు



బీజింగ్ - బీజింగ్‌లో గల అమెరికా కార్పొరేట్ సంస్థపై బీజింగ్ అధికారులు దాడిచేసి ఐదుగురు చైనా సిబ్బందిని అదుపులోకి తీసుకున్నారు. అయితే, ఇందుకు సంబంధించి చట్టపరమైన నోటీసులు అందజేయలేదు  చైనా అధికారులు బీజింగ్‌లోని యుఎస్ సంస్థ కార్యాలయంపై దాడి చేసి, దాని కార్యకలాపాలను మూసివేసి, ఐదుగురు చైనా సిబ్బందిని అదుపులోకి తీసుకున్నారని కంపెనీ తెలిపింది. ప్రపంచవ్యాప్తంగా 18 నగరాల్లో కార్యాలయాలను కలిగి ఉన్న మింట్జ్ గ్రూప్, కార్పొరేట్ విశ్లేషణడ్యూ డిలిజెన్స్ సేవలు అందిస్తోంది. అప్రకటిత దాడికి గల కారణాల గురించి తమకు ఎటువంటి చట్టపరమైన నోటీసు అందలేదని పేర్కొంది.

## సముద్రగర్భంలో డ్రోన్ పరీక్షించిన కిమ్



పోంగాంగ్ - అమెరికా, దాని మిత్రపక్షాల అణుదాడులకు పాల్పడితే ధీటుగా జవాబిచ్చేందుకు ఉత్తర కొరియా గురువారం సముద్రగర్భంలో డ్రోన్ పరీక్ష నిర్వహించింది. పరీక్ష అనంతరం ఈ డ్రోన్ రేడియో యాక్టివ్ సునామీ' సృష్టించగలదని ఉత్తర కొరియా అధినేత కిమ్ జోంగ్ ఉన్ హెచ్చరించారు. మంగళవారం నుంచి గురువారం వరకు జరిగిన పరీక్షల్లో మాక్ న్యూక్లియర్ వార్‌హెడ్లతో జతచేసిన క్రూయిజ్ క్షిపణులు కూడా ఉన్నాయని అధికారిక కొరియన్ సెంట్రల్ న్యూస్ ఏజెన్సీ శుక్రవారం తెలిపింది. నీటి అడుగున డ్రోన్ పేలుడుకు ముందు దాని తూర్పు తీరంలో దాదాపు 60 గంటల పాటు ప్రయాణించిందని తెలిపింది. ఉత్తర కొరియా వద్ద అనేక చిన్న సబ్‌మెరైన్‌లు ఉన్నాయి, ఇవి పురాతన సాంకేతికతపై ఆధారపడతాయి. అవి తీరానికి దూరంగా ఉంటే బహిరంగ జలాల్లో గుర్తించడం చాలా సులభం. యుఎస్, ఆసియాలోని దాని ప్రధాన మిత్రదేశాలు దక్షిణ కొరియా, జపాన్‌పై అణుసహకారానికి ధీటుగా నిలిచేందుకు ఉత్తర కొరియా తాజా ప్రయత్నాలను ఈ కసరత్తులు సూచిస్తున్నాయి. ఇందులో కొత్త ఘన ఇంధన బాలిస్టిక్ క్షిపణులను అభివృద్ధి చేయడం కూడా ఉంది. ఇవి త్వరితగతిన మోహరించడానికి, విమానంలో విన్యాసాలు చేయగలవు. అలాగే వార్‌హెడ్లను అందించడానికి కొత్త పరికరాలు కలిగి ఉన్నాయి.

## 'హై కమిషన్ విధ్వంసం'పై బ్రిటీష్ పార్లమెంట్‌లో ప్రస్తావన

లండన్ - లండన్‌లోని భారత హైకమిషన్‌లో ఖలిస్థాన్ అనుకూల తీవ్రవాదులు చేసిన విధ్వంసాన్ని గురువారం హౌస్ ఆఫ్ కామన్స్‌లో లేవనెత్తారు. 'ఖలిస్తానీ పోకిరీలపై'చర్య తీసుకోవాలని, భారతదేశ దౌత్య సిబ్బంది భద్రతా చర్యల గురించి ఎంపీలు డిమాండ్ చేశారు.హింస వెనుక సమూహాలను నిషేధించే చర్యల గురించి చర్చించడానికి కన్జర్వేటివ్ పార్టీ ఎంపీ బాబ్ బ్లాక్‌మన్ పార్లమెంట్‌లో చర్చించాలని సూచించారు. అలాంటివి పునరావృతం కాకుండా చూసేందుకు తీసుకుంటున్న చర్యల గురించి హౌస్ ఆఫ్ కామన్స్ నాయకుడిని ప్రతిపక్ష లేబర్ పార్టీ ఎంపీ గారెత్ థామస్ అడిగారు. క్యాబినెట్ మంత్రి విదేశాంగ కార్యదర్శి జేమ్స్ తెలివిగా ఇక్కడ భారత మిషన్ చుట్టూ ఉన్న రక్షణ చర్యలను సమీక్షిస్తున్నారని మంత్రి పెన్నీ మోర్డాంట్ ప్రకటించారు.

## ఉక్రెయిన్ శాంతి కోసం చైనా తాజా పిలుపు

బీజింగ్ - ఉక్రెయిన్‌లో యుద్ధాన్ని ముగించడానికి కాల్పుల విరమణ, శాంతి చర్చల కోసం చైనా తాజా పిలుపునిచ్చింది. గత యేడాది కాలంగా కొనసాగుతున్న  యుద్ధంలో పశ్చిమ దేశాలు తటస్థపాత్ర వహించాలని చైనా కోరింది. మాస్కోతో తనకున్న సన్నిహిత భాగస్వామ్యం కొనసాగుతుందని బీజింగ్ ప్రకటించింది. బీజింగ్‌లో శుక్రవారం ఉదయం విడుదల చేసిన 12-పాయింట్ల పత్రాన్ని బీజింగ్ విడుదల చేసింది. ఉక్రెయిన్‌లో యుద్ధంపై చైనా నాయకుడు జి జిన్‌పింగ్, ఇతర అధికారులు చాలా కాలంగా తీసుకున్న అనేక చర్యలను పేపర్‌లో పొందుపరిచారు.. ఇది వివరాలు తక్కువగా ఉన్నప్పటికీ, అణ్వాయుధాలతో సంఘర్షణను పెంచవద్దని మాస్కోనుద్దేశించి హెచ్చరించింది.  ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీలో గురువారం జరిగిన ఉక్రెయిన్ భూభాగం నుంచి రష్యాను తక్షణమే ఉపసంహరించుకోవాలని పిలుపునిచ్చే నాన్ బైండింగ్ తీర్మానం 141 నుంచి 7కి 32 మంది గైర్హాజరుతో ఆమోదించింది.

# వ్యవసాయం

చైతన్యరథం
https://www.telugudesam.org/

> పురుగుల మందులు చల్లిన తర్వాత ఆరోగ్యంలో ఏదైనా తేడా అనిపిస్తే వెంటనే ఆస్పత్రికి వెళ్లడం మంచిది. ఖాళీ డబ్బాలను భూమిలో పాతిపెట్టాలి. పురుగుల మందులు చల్లిన తర్వాత స్నానం చేయాలి. దుస్తులను ఉతికించాలి.



# కరువును తట్టుకొనే కంది

## అధిక దిగుబడిని ఇచ్చే కొత్త వంగడాలు



కరువు పరిస్థితులను తట్టుకొని తక్కువ సమయంలో అధిక దిగుబడిని ఇచ్చే కంది వంగడాలను ఇక్రిసాట్ శాస్త్రవేత్తలు అభివృద్ధి చేశారు. సాధారణ కందుల పంట కాలం 180 రోజులు కాగా, 40-50 రోజుల వ్యవధిలోనే పంట చేతికి వచ్చేలా కొత్త రకం వంగడాలను అందుబాటులోకి తీసుకువచ్చారు. ఇవి తక్కువ నీటి లభ్యత, తెగుళ్లను తట్టుకొనే సామర్థ్యం 50 శాతం అధికంగా కలిగి ఉంటాయి. ఈ వంగడాలను ఐసీఏఆర్- పల్స్ రీసెర్చ్ సెంటర్, కృషి విద్యాపీఠ్, అగ్రికల్చర్ కాలేజ్ వంటి సంస్థలతో కలిసి ఇక్రిసాట్ శాస్త్రవేత్తలు అభివృద్ధి చేశారు. ప్రస్తుత రకాలతో హెక్టారు విస్తీర్ణంలో 750-850 కిలోల దిగుబడి వస్తున్నది. అయితే, 2050 నాటికి ఏకంగా 1400-1600 కిలోల దిగుబడిని సాధించేలా హైబ్రిడ్స్ ఐసీపీహెచ్ 2433, ఐసీపీహెచ్ 2431, ఐసీపీహెచ్ 2429, ఐసీపీహెచ్ 2438 రకాలను అందుబాటులోకి తీసుకొచ్చారు.



తెలుసుకుందాం..

### పచ్చిరొట్టతో భూసారం పెంచేద్దాం

సేంద్రియ విధానంతో పోల్చుకుంటే రసాయనాలతో సాగు చేస్తున్న రైతులు ఎక్కువ ఉన్నారు. ఈ క్రమంలోనే ఎక్కువ శాతం రైతులు జరిగే పరిణామాలను ఆలోచించకుండా, జరుగుతున్న కాలుష్యాన్ని గుర్తించకుండా ఈ విధానంలో సాగుచేస్తున్నారు. వారికి తెలియకుండానే రసాయనాలతో తమ భూసారాన్ని తగ్గించుకుంటున్నారు. మరి తగ్గిన భూమి సారం పెరగాలంటే ఎలా? మీరే స్వయంగా భూసారాన్ని పెంచుకోవచ్చు, ప్రతి పంట ముందు పశుపేడ చల్లుకుంటే తక్కువ వ్యవధిలోనే సారం పెరగుతుంది. ముఖ్యంగా పచ్చిరొట్ట ఎరువులతో కూడా సులభంగా భూసారం పెంచుకోవచ్చు, పచ్చిరొట్టతో భూసారం పెరగడం మాత్రమే కాకుండా, మీకు ఎంతోకొంత ఆదాయం వస్తుంది. జీలుగుసాగు చేసి భూసారాన్ని సులభంగా పెంచుకోవచ్చు, అంతే కాకుండా జనుము, జీలుగ, పిల్లిపెసర, వెంపలిని భూమిలో దున్నడం ద్వారా కూడా భూసారం త్వరగా పెరుగుతుంది.

జాగ్రత్తలు

### అరటిలో నులి పురుగు, పేనుబంక నివారణ చర్యలు!

అరటిని నాటే సమయులో కార్బోఫ్యూరాన్ 3G లేదా ఫోరేట్ 10G ఏ10 గ్రా/వాడాలి. లేదా 250-400 గ్రాముల వేపపిండిని వేయాలి. పేనుబంక ద్వారా అనేక వైరస్‌లు తోటని నాశనం చేస్తాయి. బంచీ టాప్ వైరస్‌కి వాహకంగా ఉంటుంది. ఇవి రసాన్ని పీల్చి మొక్కల నాశనానికి కారణం అవుతాయి. అధిక తేమ శాతం వీటి తాకిడికి అనుకూలంగా ఉంటుంది. పేనుబంక ఎక్కువగా ఆకుల దిగువ బాగాన ఉంటాయి. 10-15 రోజుల వ్యవధిలో మోనోక్రోటోఫాస్ (0.05%) లేదా మలాథియాన్ (0.1%) పిచికారీ చేయడం వలన పేనుబంకని సమర్థవంతంగా ఎదుర్కోవచ్చు, ఇది పునరావృతం కాకుండా నిరోధించడానికి ఫోరేట్ ఏ 1.0 కిలో/హెక్టారు మొక్కలపై కాకుండా నేలలో వేసుకోవాలి.

# యాలకుల సాగు.. లాభాలు బహుబాగు

భారతీయ వంటగదిలోని ముఖ్యమైన సుగంధ ద్రవ్యాల నుండి ఆయుర్వేద ఔషధం వరకు, యాలకులకు ముఖ్యమైన పాత్ర ఉంది. 'క్వీన్ ఆఫ్ స్పైసెస్'గా పేరుగాంచిన యాలకులు, వంటగదితో పాటు రైతుల జీవితాన్ని తీర్చిదిద్దడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. మహారాష్ట్రలోని కొంకణ్ నుంచి కర్ణాటక, కేరళ, తమిళనాడు వరకు రైతులు యాలకుల సేంద్రీయ వ్యవసాయం చేస్తూ మంచి ఆదాయాన్ని పొందుతున్నారు. సుగంధ ద్రవ్యాల రాణిగా పిలువబడే ఈ ఔషధ మొక్కను వెలదోడ, విలయాచి వెల్దోడ, ఇలాచి, యాల్లా అని కూడా పిలుస్తారు. ఇది రైతుల ఆదాయాన్ని పెంచడంలో సహాయపడుతుంది. ఒక నీడనిచ్చే చెట్టు, ఇది సూర్యరశ్మి నుంచి రక్షించడానికి కొబ్బరి, తమలపాకుల తోటల మధ్యలో పెరుగుతుంది. దీని సాగుకు ఎక్కువ వర్షం లేదా ఎక్కువ వేడి అవసరం లేదు. కానీ రుతుపవనాల తేమ, తేమ మధ్య దాని కొత్త తోటలను సిద్ధం చేయడం ద్వారా మెరుగైన ఉత్పత్తిని పొందవచ్చు. 3 మీటర్ల వ్యవధిలో అరెకనట్, కొబ్బరి చెట్లను నాటితే, ప్రతి రెండు చెట్ల మధ్య ఒక యాలకులు కూడా నాటుతారు. దీని సాగుకు ఎక్కువ నీరు అవసరమవుతుంది. కాబట్టి వర్షాకాలంలో దీనిని సిద్ధం చేయడం ద్వారా, మీరు వర్షపు నీటి సంరక్షణకు కూడా ఏర్పాట్లు చేయవచ్చు. యాలకులు ఎక్కువ నీటిని తట్టుకోలేవని, అవి నేలలో తేమను మాత్రమే నిర్వహించాల్సిన అవసరం ఉందని మేము మీకు చెప్తాము. సారవంతమైన నేలలో యాలకులు సాగు చేసిన



తర్వాత ప్రతి 4 రోజులకు నీటిపారుదల పనులు చేయాలి. సేంద్రియ పద్ధతిలో యాలకుల సాగు లాభదాయకమైన ఒప్పందంగా నిరూపించబడింది. అటువంటి పరిస్థితిలో, సేంద్రియ పద్ధతిలో మాత్రమే తోటలో పోషకాహార నిర్వహణ చేయాలి.

# చిత్రం

చైతన్యరథం
https://www.telugudesam.org/

'సోషల్ మీడియాలో ఎవరికి నచ్చినట్టు వాళ్లు రాస్తున్నారు. నేను విడాకులు ఇస్తున్నాననీ వదంతలు పుట్టించారు. నటుడు కోట శ్రీనివాసరావు మరణించినట్టు కూడా రూమర్స్ క్రియేట్ చేశారు. అది చూసి షాకయ్యా" - శ్రీకాంత్





3

న్యాచురల్ స్టార్ నానితో హిట్ 3 ఉండబోతుందని కూడా ఇప్పటికే ప్రకటించేశాడు శైలేష్ కొలను.



## సావిత్రమ్మ పాత్రలో నటించడానికి భయపడ్డా

"మహానటి'కి నేను తొలుత నో చెప్పాను. సావిత్రమ్మ పాత్రలో నటించడానికి ఎంతో భయపడ్డాను. కానీ, దర్శకుడు నాగ్ అశ్విన్ 'ఇది నువ్వు చేయగలవు' అని ధైర్యనిచ్చారు. ఆయనే నన్ను అంతగా నమ్మినప్పుడు.. నన్ను నేనెందుకు నమ్మకూడదనుకున్నా. ఆ పాత్రను అంగీకరించినందుకు నన్ను ట్రోల్ చేశారు. అది నాకు తెలియదు. ఆ సినిమా ప్రమోషన్స్‌లో ఉన్నప్పుడు.. 'మీపై వస్తోన్న విమర్శల గురించి స్పందించగలరు' అని విలేకర్లు అడిగారు. అప్పుడే నాక్కూడా ఈ ట్రోల్స్ గురించి తెలిసింది. సోషల్‌మీడియాలో వచ్చే నెగెటివిటీపై నేను అంతగా ఆసక్తి చూపించను. అందుకే ట్రోల్స్, విమర్శలు నా వరకూ రావు. ఇక 'మహానటి' అప్పుడు ఎన్నో సవాళ్లు ఎదుర్కొన్నాను. సావిత్రమ్మకు విపరీతమైన ప్రేక్షకాదరణ ఉంది. ఆమె బయోపిక్‌లో నటించడం భయంగా అనిపించింది. ఆమె కుమార్తెతో మాట్లాడి ఎన్నో విషయాలు తెలుసుకున్నాను. సవాళ్లు, విమర్శలు ఉన్నప్పటికీ ఆ పాత్ర చేసినందుకు సంతోషంగా ఉన్నా" అని కీర్తి సురేశ్ వివరించారు.



## సినీ ఇండస్ట్రీలో మరో విషాదం.. ప్రముఖ దర్శకుడు మృతి

బాలీవుడ్ దర్శకుడు ప్రదీప్ సర్కార్ (68) కన్నుమూశారు. గత కొన్ని రోజులుగా తీవ్ర అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న ఆయన శుక్రవారం తెల్లవారుజామున తుదిశ్వాస విడిచారు. మూత్రపిండాల సమస్యలతో బాధపడుతున్న ప్రదీప్ డయాలసిస్ చేయించుకుంటున్నారు. పొటాసియం స్థాయిలు క్రమంగా పడిపోవడంతో వెంటనే ప్రదీప్‌ను కుటుంబ సభ్యులు ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. ప్రదీప్ సర్కార్ మృతి వార్తను బాలీవుడ్ నటి నీతూ చంద్ర ట్విట్టర్ ద్వారా తెలియజేశారు. 'ప్రియమైన దర్శకుడు ప్రదీప్ సర్కార్ దాదా మృతి వార్త నన్ను ఎంతో బాధించింది. నా సినీ కెరీర్ ఆయన చిత్రంతోనే ప్రారంభమైంది' అంటూ ట్వీట్ చేశారు. మరోవైపు ప్రదీప్ మృతి విషయాన్ని ఆయన సోదరి మాధురి కూడా ట్విట్టర్ ద్వారా వెల్లడించారు.

# క్రీడలు

ఇండియన్ ప్రీమియర్ లీగ్ మార్చి 31 నుంచి మొదలు కాబోతుంది.



## మహిళల బాక్సింగ్ చాంపియన్‌షిప్‌లో ఫైనల్‌కు నలుగురు

భారత మహిళా బాక్సర్లు రింగ్‌లో దమ్ము చూపిస్తున్నారు. తాము ఎవరికీ తీసిపోమని నిరూపిస్తూ ప్రతిష్ఠాత్మక ప్రపంచ బాక్సింగ్ చాంపియన్‌షిప్‌లో పంచ్‌లతో విరుచుకుపడుతున్నారు. బౌట్ బౌట్‌కు తమ పంచ్ పవర్‌ను పెంచుకుంటూ ప్రత్యర్థుల పాలిట సింహస్వప్నంలా నిలుస్తున్నారు. సొంత ఇలాఖాలో జరుగుతున్న ప్రతిష్ఠాత్మక వరల్డ్ బాక్సింగ్ టోర్నీలో నిఖత్ జరీన్, నీతూ గంగాస్, లవ్లీనా బొర్గోహై, సవీటీ బూర పసిడి పతక పోరులోకి దూసుకెళ్లారు. శని, ఆది వారాల్లో ఫైనల్ బౌట్‌లు జరుగనున్నాయి.

### నేటి మ్యాచ్‌లు

శ్రీలంక x న్యూజిలాండ్
(మ.1.00 నుంచి)

# ఐపీఎల్ ఆరంభ వేడుకల్లో 'నాటు నాటు'.. సందడి?



క్రికెట్ ఫ్యాన్స్ వేయికళ్లతో ఎదురుచూస్తోన్న ఐపీఎల్ ఈనెల 31న అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోడీ క్రికెట్ స్టేడియంలో ప్రారంభం కానుంది. ప్రారంభ మ్యాచ్‌లో గుజరాత్ టైటాన్స్-చెన్నై సూపర్ కింగ్స్ జట్లు పోటీ పడనున్నాయి. కోవిడ్ భయంతో గత మూడేళ్లుగా కూడా ఆరంభ వేడుకలు రద్దవుతూ వచ్చాయి. ఈసారి అట్టహాసంగా ఐపీఎల్ ఆరంభ వేడుకలు జరిగేలా ప్రణాళికలు రచిస్తోంది బీసీసీఐ. ఇందుకోసం ఇప్పటికే నేషనల్ క్రష్ రష్మిక మందన్నా, మిల్కీ బ్యూటీ తమన్నాలతో లైవ్ పెర్ఫామెన్స్‌కు సంప్రదింపులు జరుపుతున్నట్లు తెలుస్తోంది. ఇదిలా ఉంటే ఇటీవల ఆస్కార్ అవార్డుతో ప్రపంచ వ్యాప్తంగా ప్రశంసలు అందుకున్న 'నాటు నాటు' సాంగ్‌ను ఐపీఎల్ వేడుకల్లో ప్రత్యేకంగా ప్రదర్శించాలని బీసీసీఐ నిర్ణయించుకుందట. అయితే ఈ పాటకు ఎన్టీఆర్, రామ్‌చరణ్‌లతో లైవ్ పెర్ఫామెన్స్ ఇవ్వాలని కూడా బీసీసీఐ పెద్దలు భావిస్తున్నారట. ఇందుకోసం ఇప్పటికే పాన్ ఇండియా హీరోలతో సంప్రదింపులు జరుపుతున్నారట. త్వరలోనే ఈ విషయంపై క్లారిటీ రానుందని బీసీసీఐకు చెందిన ఒక అధికారి వెల్లడించారు. అన్నీ కుదిరితే అహ్మదాబాద్‌లో జరిగే ఆరంభ మ్యాచ్‌కు ముందు ఎన్టీఆర్, రామ్ చరణ్‌ల డ్యాన్స్ పెర్ఫామెన్స్ ఉండొచ్చు

చైతన్యరథం



మహబూబాబాద్ పార్లమెంట్ పినపాక అసెంబ్లీ నియోజకవర్గం కో-ఆర్డినేటర్ తాత మాధవి లత ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమంలో భాగంగా 34 సభ్యత్వ పుస్తకాలను పూర్తి చేసి వాటికి సంబంధించిన 85 వేల రూపాయలను టీడిపి అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ అందజేసి మరో 100 సభ్యత్వ పుస్తకాలను తీసుకున్నారు.

# పేదల భూములు లాక్కుంటున్నారు

**బక్కని నర్సింహులు ధ్వజం**



తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో కాపాడిన పేదల భూములను లాక్కోవడంపై టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు బక్కని నర్సింహులు ధ్వజమెత్తారు. షాద్ నగర్ నియోజకవర్గం ఫరూక్ నగర్ మండలం కిషన్నగూర్‌లో ఇంటింటికి తెలుగుదేశంలో పాల్గొన్నారు. గ్రామస్థులు బక్కని నర్సింహులును చుట్టుముట్టి సర్వే నెం 618లో 33గుంటల భూమిని అక్రమంగా శతాబ్ది టౌన్ షిప్ వెంచర్ కింద ఆక్రమించడంపై ఫిర్యాదు చేశారు. 2017వరకు ప్రభుత్వభూమిగా ఉన్న ఈ స్థలం 2018లో రికార్డులు తారుమారు చేశారని చెప్పారు. దీనిపై బక్కని నర్సింహులు స్పందిస్తూ, " పేదల అసైన్డ్ భూములు, దేవాదాయ భూములు, వక్ఫ్ భూములు, చివరికి భూదాన్ భూములకు కూడా భద్రత లేకుండా పోయిందని, చెరువులు, కుంటలను యధేచ్ఛగా ఆక్రమిస్తున్నా ప్రభుత్వం చోద్యం చూస్తోందని" విమర్శించారు. మళ్లీ టిడిపి వస్తేనే ప్రజల ధనమాన ప్రాణాలకు రక్షణ ఉంటుందన్నారు. టిడిపి హయాంలో గ్రామంలో చేపట్టిన పలు అభివృద్ధి పనులను గుర్తుచేశారు. అప్పట్లో ముఖ్యమంత్రి చంద్రబాబు గ్రామంలో జన్మభూమి కార్యక్రమం గురించి ప్రస్తావించారు. ప్రిన్సిపల్ సెక్రటరీ రెడ్డయ్య కూడా గ్రామాన్ని సందర్శించారని తెలిపారు. కల్వర్ట్ నిర్మాణం, వాటర్ షెడ్ అభివృద్ధి, సిసి రోడ్లు, బిటి రోడ్లు, పాఠశాల భవనం, ప్రహరీగోడ, పరేశ్ కుంటకు ఫీడర్ ఛానల్ అన్నీ తెలుగుదేశం ప్రభుత్వహయాంలో జరిగినవే అన్నారు. తెలంగాణకింత చేసిన తెలుగుదేశం పార్టీని అన్నివర్గాల ప్రజలు ఆదరించాలని విజ్ఞప్తి చేశారు. టిడిపి హయాంలో జరిగిన అభివృద్ధిపై రూపొందించిన కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మహబూబ్ నగర్ పార్లమెంట్ టిడిపి నాయకులు అంజయ్య, జోగు లక్ష్మయ్య, విట్టల లక్ష్మయ్య మాజీ సర్పంచి సింగరం శ్రీను తదితరులు పాల్గొన్నారు.



ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో భాగ్యనగర్ కాలనీ లోని అవినాష్ కాలేజ్ లో బ్లడ్ డొనేషన్ క్యాంప్ లో పాల్గొన్న నారా రోహిత్

# పెండింగ్ బిల్లులు కోసం టిడిపి నాయకుని వినూత్న నిరసన



టిడిపి నాయకుడు, కాంట్రాక్టర్ కళ్యాడపు ఆగయ్య కరీంనగర్ నగర పాలక సంస్థ కార్యాలయం ఎదుట పెండింగ్ బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం వినూత్న మైనరీతిలో నిరసన చేపట్టారు. తనతో పాటు తోటి కాంట్రాక్టర్ ల సమస్యలు పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈసందర్భంగా కళ్యాడపు ఆగయ్య కాంట్రాక్టర్ ల డిమాండ్ కు సంబంధించిన ఫ్లెక్సీ చేతబూని కార్యక్రమం ప్రారంభించి అనేక విధాలుగా, అనేక పద్ధతులలో కార్యక్రమం కొనసాగించారు. అర్ధనగ్నంగా ప్రదర్శన, ప్రధాన ద్వారం వద్ద, దానిముందు అడ్డంగా పడుకోవటం జరిగినది, చెవులో పులుపెట్టుకోవడం, చెవులో బీడీలు పెట్టుకొని, చేతులో రెండు చిప్పలు పట్టుకుని, తన కాళీ చెప్పుతో చెంపలపై కొట్టుకోవడం, చేతిలో విస్తరి ఆకు పట్టుకొని భిక్షాటన చేయడం, విస్తరి ఆకులో లేని తిండి తినటం, ద్వారం వద్ద ముక్కు భూమికి రాయటం, పొర్లుదండాలు అటు, ఇటుగా చేయటం, వచ్చిన వారి బూట్లు తుడవడం, చెప్పులు తలపై పెట్టుకోవడం, నగర పాలక అధికారుల వాహనాలు తుడవడం లాంటి పద్ధతుల్లో ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ధర్నా అనంతరం నగర పాలక అదనపు కమిషనర్ కు వినతిపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో ముఖ్య కాంట్రాక్టర్ లు బి.రాంచంద్రం, టి.రాజేశం, కె.అజెయ్, బి.మహేందర్, ఏ.మోహన్, టి. వెంకటేశ్వర్ రావు, బి.గణపతి రెడ్డి, ప్రభాకర్, హైమద్, వజీర్, బి.భగువాను, ఓ.రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయంపై టీడీపీ సంబరాలు



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జరిగిన శాసనమండలి ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి చెందిన పంచుమర్తి అనూరాధ అనూహ్య విజయం సాధించడంపట్ల శుక్రవారం కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిశీలకుడు వంచ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో టీడీపీ శ్రేణులు సంబురాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా పార్టీ కరీంనగర్ పార్లమెంట్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో అనూరాధకు అభినందనలు తెలుపుతూనే స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పార్టీ కరీంనగర్ నియోజకవర్గ కోఆర్డినేటర్ కళ్యాడపు ఆగయ్య మాట్లాడుతూ ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీగా అనూరాధ గెలవడం ఆనందదాయక మన్నారు. ఈమె గెలుపుతోపాటు ఇటీవల మూడు స్థానాల్లో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లోనూ తెలుగుదేశం పార్టీ మూడింటినీ కైవసం చేసుకోవడంతో పార్టీ శ్రేణుల్లో హర్షాతిరేకాలు వెల్లువెత్తుతున్నాయన్నారు. ఈ గెలుపుతో రానున్న ఎన్నికల్లో టీడీపీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో మానకొండూర్, సిరిసిల్ల నియోజకవర్గాల కో-ఆర్డినేటర్లు ఎడ్ల వెంకటయ్య, ఆవునూరి దయాకరరావు, రాష్ట్ర నాయకులు పర్లపల్లి రవీందర్, సాయిల్ల రాజమల్లయ్య నందాల శివచంద్ర ప్రసాద్, ఎర్రవెల్లి రవీందర్, పార్లమెంట్ నాయకులు సందెబోయిన రాజేశం, బోలుమల్ల సదానందం, తాటికొండ శేఖర్ గౌడ్, ఎర్రవెల్లి వినీత్, రొడ్డ శ్రీనివాస్, హయగ్రీవచారి, మిట్టపల్లి శ్రీనివాస్, నరేందర్ దత్తు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటికి తెలుగుదేశం



మల్కాజిగిరి నియోజకవర్గంలో



నిజామాబాద్ రూరల్ నియోజకవర్గం డిచ్ పల్లి మండలంలో




కోదాడ మునిసిపాలిటీ లో



పినపాక నియోజకవర్గం ఆశ్వాపురం మండలంలో



పరకాల నియోజకవర్గం గీసుకొండ మండలంలో



మహబూబ్ నగర్ పట్టణం లో



చేవెళ్ల నియోజకవర్గం హిమాయత్ నగర్ గ్రామంలో



కోరుట్ల నియోజకవర్గం మల్లాపూర్ మండలంలో



మెదక్ నియోజకవర్గం చిన్న శంకరపేట మండలంలో



శేరిలింగంపల్లి నియోజకవర్గం లో